కర్నూలు | నంద్యాల

వార్త

16 ఫిబ్రవరి , 2025 ఆదివారం పేజీలు 4

## ఆళ్లగడ్డను.. సుందరంగా మారుస్తా..



**ఆళ్లగడ్డ, ఫి బ్రవరి 15, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ ఏమేమికావాలో అన్ని తెలుసుకొని త్వరలో ఆళ్లగడ్డ అతిసుందరంగా మారుస్తానని అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామిలన్ని నేరవేరుస్తానని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. శనివారం ఆళ్లగడ్డపట్టణంలోని టిడ్కో గృహాల సముదాయ ప్రాంతంలో ప్రజాసమస్యల పరిష్కాం వేదిక కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని టిడ్కో గృహాల్లో నివసిస్తున్న వారికి తడిచెత్త పొడి చెత్త బయటపడవేయకుండా విడి విడిగా సంబంధిత టబ్బుల్లో వేయాలని ప్రజలకు టబ్బులను పంపిణి చేసి పరిసరప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సుమారు 100 మంది సమస్యలు పెన్షన్, ఇళ్లు, ఆరోగ్యం, కరెంటు తదితర అర్జీలను స్వీకరించారు. వినతులను సంబంధిత అధికారులకు ఇచ్చిన పరిష్కరించేవిధంగా చూడాలని అదేశించారు. అనంతరం ఆమెమాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేసి ప్రజల కోసం ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖాధికారులతో పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేసే పనులను ఎప్పటికప్పుడు అధికారులు వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. మున్సి పాలిటి పరిధిలో అధికారులతో కలిసి స్వచ్ఛ ఆళ్లగడ్డగా మార్చేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. 1,392 టిడ్కో గృహాల్లో చాల మంది ఇళ్లు లేక బాడుగలకు ఉన్నవాళ్లే ఉన్నారని లబ్ధిపొందిన వారు ఎక్కడో ఉండి అసలైన పేదవారికి బాడుగలకు ఇచ్చి హాయిగా ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడిడెక్కడివారో ఇళ్లు తీసుకున్నారని అందులో పెట్రోల్ బంకు ఓనర్ కూడ నిరుపేద కింద ఇల్లు తీసుకున్నారన్నారు. త్వరలో లిస్టు తీసుకొని పరిశీలిస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిల మేరకు టిడ్కో గృహాల సముదాయం చుట్టు కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని అలాగే వాటర్ సమస్య లేకుండా చూసుకుంటామని ఆమె తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కిశోర్, తహశీల్దార్ జ్యోతిరత్నకుమారి, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో నకిలి దర్శనంటికెట్ల.. గుట్టురట్టు..!



**శ్రీశైలదేవస్థానంలో కొందరు కేటుగాళ్లు ఈజి మణికి అలవాటుపడి సాహసం చేయరా డింభకా అన్న చందంలా ఏకంగా నకిలి టికేట్లను అంతర్‌జాలంలో తయారు చేసి భక్తులకు టికేట్లను ఇచ్చి ఆలయంలోకి దర్శనానికి పంపుచుండగా తనీఖీల్లో టికేట్ల బాగోతం బట్టబయలు అయింది.గత ఏడాదికి చెందిన టికేట్లను అంతార్జాలంలో టికేట్లను ఎకంగా ఎడిటింగ్ చేసి తేదిలను సంవత్సరంను మార్పు చేసి దేవస్థానం అధికారులకు టికేట్లపై అనుమానం రాకుండా సరిదిద్ది శుక్రవారం మధ్యాహనం సమయంలో స్పర్శదర్శనంకు భక్తులను పంచించే ప్రయత్నం చేసాడు ఓ కేటుగాడు..**

**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి15, ప్రభావార్త** ఈ నకిళి టికేట్లను స్కాన్ చేస్తే విషయం బయట పడుతుందోమెనన్న అతి తెలివితో అ కేటుగాడు భక్తులు వెళ్లే స్పర్శదర్శనం దారిలో కాకుండా దారి మల్లించి ఉచిత క్యూలైన్ల వద్ద నుండి తీసుకుపోయే పనిచేసాడు. ఏది ఏమైతేనేమి కేటుగాడు ఊహించినట్లుగా స్పర్శదర్శనంకు వెళ్లే క్యూలైన్ల వద్దకు భక్తులు చేరుకున్నారు. అక్కడ టికేట్లను తనీఖి చేస్తుండగా అనుమానం కలుగడంతో అక్కడి సిబ్బంది అధికారులకు సమాచారం ఇవ్వడంతో వాటిని పరిశీలించడంతో విషయం బయటపడింది.అదే విధంగా అ టికేట్ల పైన దేవస్థానం సిల్ (స్టాంపు)ను,సంతకం పోర్జరి కూడా చేసినట్లు ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది.స్పర్శదర్శనం టికేట్లను అంతర్ జాలంలో ఎడిటింగ్ చేసి భక్తులను తీసుకుపోయే దందా ఎంతకాలం నుండి సాగుతుందో అధికారుల విచారణలో వెల్లడి కావాల్సి ఉంది.ఈ విషయంపై దేవస్థానం అధికారులు జరిగిన సంఘటనపై ఈఓకు సమాచారం తెలియపరిచినట్లు సమాచారం.ఈ విషయంపై దేవస్థానం అధికారులు భాధ్యులైన వారిపై ఎటువంటి చర్యలకు ఉపక్రమిస్తారో వెచి చూడాల్సి ఉంది.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు..ఆదాయ వనరులుగా మారాలి

**- వర్మీ కంపోస్ట్‌ను రైతులు వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించండి**



**గోనెగండ్ల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులుగా మారాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు.మండల కేంద్రమైన గోనెగండ్లలోని శనివారం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాలు అన్నింటినీ నిర్వహణ లోనికి తీసుకొని రావాలన్నారు. ప్రజలు తడి,పొడి చెత్తను వేర్వేరుగా గ్రామ పంచాయతీ సిబ్బందికి అందచేసే విధంగా చూసుకోవాలని కలెక్టర్ డీపీఓను ఆదేశించారు. ప్రజల సహకారంతో గ్రామాలను శుభ్రంగా ఉంచుకునేలా గ్రామ పంచాయతీ సిబ్బంది పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్తులకు స్వంత స్థలాలు ఉంటే వాటిలో కంపోస్టు పిట్‌లు తవ్వుకుని వర్మీ కంపోస్టులు తయారీ చేసుకొనే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.గ్రామ పంచాయతీ సిబ్బంది సేకరించిన తడి చెత్తను వర్మీ కంపోస్టుగా తయారీ చేయాలని,పొడి చెత్తను కూడా ప్రాసెస్ చేసి ద్వారా ఆదాయ వనరులను సమకూర్చుకోవాలని సూచించారు. షెడ్‌లో పని చేసే క్లాస్ మిత్రాలకు సకాలంలో వేతనాలను అందించాలని, వారి ద్వారా కేంద్రాలు సక్రమంగా పని చేసేలా చూసుకోవాలని కలెక్టర్ డీపీఓను ఆదేశించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల వద్ద ఆహ్లాదకర వాతావరణంలో ఉండే విధంగా చెట్లను పెంచాలన్నారు.వర్మీ కంపోస్ట్‌ను రైతులు వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ డీపీఓను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో కొబ్బరి చెట్టును నాటారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి,జడ్పి సీఈఓ నాసరారెడ్డి,డీపీఓ భాస్కర్, డిఎల్‌పిఓ నూర్జ హన్,తహశీల్దార్ కుమార్‌స్వామి, ఎంపీడీవో మణిమంజరి,సీఐ గంగాధర్,ఏవో హేమలత, ఎంఈవోలు రామాంజినేయులు, నీలకంఠ, సర్పంచ్ హైమావతి, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడండి-జిల్లా కలెక్టర్

**గోనెగండ్ల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** వేసవి కాలంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. శనివారం మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెకు ్టను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని జీడీపీ డీఈఈ విజయ్‌కుమార్‌ను ఆదేశించారు.ప్రస్తుతం గాజులదిన్నె ప్రాజెక్టులో ఎన్ని టీఎంసీల నీరు నిల్వ ఉందని,ప్రాజెక్టు కింద ఎన్ని ఎకరాల ఆయకట్టు ఉందని డీఈఈని అడిగి తెలుసుకున్నారు.హెచ్ ఎన్ ఎస్ ఎస్ నుండి ప్రాజెక్టుకు నీటి విడుదల గురించి కలెక్టర్ ఆరా తీశారు.నీరు ఏమైనా తగ్గుతోందా అని,నిత్యం మానిటర్ చేస్తూ ఉండాలని అన్నారు.ఒకవేళ నీటి డిశ్చార్జ్ ఏమైనా తగ్గితే వెంటనే తెలియచేయాలని కలెక్టర్ గాజులదిన్నె ప్రాజెక్టు డీఈఈని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి,జీడీపీ డీఈఈ విజయ్‌కుమార్, తహశీల్ధార్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వామ్యులు కావాలి

**- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**



**నంద్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు చేపట్టిన స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగస్వామ్యులై నంద్యాల జిల్లాను స్వచ్ఛత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు చేయూత నివ్వాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి పిలుపునిచ్చారు. మహానంది మండలం గాజులపల్లె, అయ్యలూరు గ్రామాల్లోను, నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వర్ణఆంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర భంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగప్రదేశాలు, పబ్లిక్ స్థలాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు కలెక్టరు అవగాహన కల్పించారు. పరిశుభ్రమైన రాష్ట్రంగా ఏపిని దేశంలో అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్రప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమాలను ప్రతినెల మూడవ శనివారం పటిష్టంగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి నెలకొకటి చొప్పను 12 మాసాలకు 12 అంశాలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఫిబ్రవరి మాసంలో వనరు-మూలవనరు అంశంతో స్వచ్ఛ కార్యక్రమాలను పాటిస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. ఇదిలా ఉండగా పాణ్యం మండలం భూపనపాడు గ్రామంలో జాయింటు కలెక్టరు సి.విష్ణుచరణ్ స్వచ్ఛదివస్ కార్యక్రమంలో పాల్గొని పారిశుద్ధ్యచర్యలు చేపట్టారు.

## ప్రజలను పీడిస్తున్న.. వడ్డీ వ్యాపారస్తులు..!

- సామాన్యుల జీవితాలతో చెలగాటమాడుతున్న వ్యాపారస్తులు
- నూటికి రూ.5 నుండి రూ.15ల వరకు అధిక.. వడ్డీలు వసూళ్లు చేస్తున్న వైనం



**ఆలూరు రూరల్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:** ఆలూరు మండలంలో పేద ప్రజలను, చిరు వ్యాపారులు, చిరు ప్రభుత్వ ఉద్యోగస్తులను వడ్డీ వ్యాపారస్తులు పట్టి పీడిస్తున్నారు. వారి అవసరాల నిమిత్తం వడ్డీకి తీసుకున్న పాపానికి అసలు కన్నా వడ్డీయే ఎక్కువవుతుందని బాధితులు వాపోతున్నారు. అంతేకాక వారు చెప్పిన టైమ్‌కు కట్టలేని పక్షంలో మారో రూ.5లు అదనంగా వడ్డీ వసూళ్లు చేస్తున్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తులు గిరిజనులు, నిరక్ష్యరాసులను ఆసరాగా చేసుకుని ఇష్టానురీతిగా వడ్డీ వసూళ్లు చేస్తు వారి జేబులను గుల్ల చేస్తున్నారు. వడ్డీ వ్యాపారం ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా వ్యాపారం చేస్తూ అంతా మా ఇష్టం మాకు ఎదురు ఎవరులేరన్నా రీతిలో వారి ఆగడాలు ఉన్నాయి. ఇటు పేద ప్రజలు, రైతులు, చిరు వా ్యపారస్తులు వారి అవసరాలకు వ్యాపారంగా మలుచుకుని వడ్డీ వ్యాపారస్తులు లక్షలకు పడగలెత్తుతున్నారు. ఇటీవల కాలంలో ఆలూరులో వడ్డీకి తీసుకున్న వ్యక్తి ఆయన పనిచేసే దగ్గరకు వెళ్లి వారి తోటి సిబ్బంది పక్కన ఉన్న కూడా అసభ్యకరంగా మాట్లాడడమే కాకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేరు చెప్పడానికి ఇష్టపడని ప్రభుత్వ చిరు ఉద్యోగి వాపోతున్నారు. వడ్డీ వ్యాపారులు ప్రభుత్వం నుండి ఎలాంటి లైసెన్స్ లేకుండా అధిక వడ్డీలు వసూళ్లు చేస్తూ వడ్డీ వ్యాపారం చేయడమేమిటని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. వడ్డీ వ్యాపారస్తుల దగ్గర వడ్డీకి తీసుకున్న వారిలో రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు ఉండడం గమనార్హం. చిన్న చిన్న ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ తమ అవసరాల నిమిత్తం డబ్బులు వడ్డీకి తీసుకోవడంతో వారికి వచ్చే నెల జీతంలో సగానికి పైగా జీతం వడ్డీకే సరిపోతుందని వారు వాపోతున్నారు. వీధివ్యాపారులు తమ వ్యాపారానికి సరిపడే డబ్బులు లేకపోవడంతో ఉదయం రూ.10000వేలు తీసుకుంటే సాయంత్రానికి అదనంగా రూ.100లు కలిపి రూ.10,100లు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో వడ్డీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందని చెప్పవచ్చు. ఉదయం తోపుడు బండ్లు మరియు హమాలీలు, కూలీలు రోజు మొత్తం కష్టపడితే వచ్చిన లాభం వడ్డీ వ్యాపారస్తులకే కట్టాల్సి వస్తుందని చిరు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది వడ్డీ వ్యాపారస్తులు వడ్డీకి ఇచ్చే సమయంలో సదరు వ్యక్తి నుండి తాకట్టు కింద ద్విచక్ర వాహనాలు, బంగారం, ఇంటి పేపర్లు, తెల్ల పేపర్ల పై సంతకాలు చేయించుకుని బ్లాంక్ చెక్‌లు వంటి తనఖా కింద తమ వద్ద పెట్టుకుంటున్నారు. ఇంత చేసినా వడ్డీ మాత్రం ముక్కుపిండి వసూళ్లు చేస్తున్నారని సంబంధిత బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తుల పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఇలాగైతే..ఎలా..!?

: అర్ధరాత్రి ఇష్టారాజ్యంగా పనులు చేస్తారా

: సీఎం దృష్టికి తీసుకెళ్తాం.. అవసరం అయితే కోర్టుకెళ్తాం..



**ఇలాగైతే ఎలా అండి, పది కాలాలపాటు శాశ్వతంగా ఉండాల్సిన పనులు అర్ధరాత్రి ఇష్టారాజ్యంగా చేస్తారా, త్వరగా పనులు పూర్తి కావాలని ఉద్దేశంతో భారీ వాహనాలతో నూతన బీటి రోడ్డు నిర్మాణానికి ఇరువైపున పక్కనే అందుబాటులో ఉన్న నాసిరకం మట్టిని వాడతారా అంటూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి వారి వెంకటేశ్వర రెడ్డి ఆరోపించారు.**

**మిడుతూరు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిడుతూరు, ఓర్వకల్లు రహదారి మధ్యలో చింతలపల్లి గ్రామం నుండి ఆరు కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణం జరిగింది. ఆర్ అండ్ బి కింద దాదాపు కోటి 40లక్షలు నిధులతో పనులు చేపట్టారు. అయితే నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు రహదారికి ఇరువైపులా దెబ్బతినకుండా ఉండటానికి ప్రత్యేకంగా మరుసు వాడాల్సింది ఉందన్నారు. అయితే అలా కాకుండా రహదారికి పక్కనే ఉన్న నాణ్యత లేని మట్టిని, వాడి చదును చేస్తున్నారు. అది అర్ధరాత్రి సమయంలో కొత్త రోడ్డు నిర్మాణం పైనే భారీ వాహనాలతో మట్టిని చదును చేసే పనులు చేపట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. అర్ధరాత్రి సమయంలో మట్టి చదును చేసే పనులు ఎందుకు చేయాలి, ఆ సమయంలో అధికారులు కూడా లేరు. కాంట్రాక్టర్లు అధికారులను లెక్కచేయడం లేదనేది అర్థమవుతుందని అన్నారు. రహదారి కి ఇరువైపులా భారీ వాహనాలతో పక్క మట్టి వేయడం వల్ల, మట్టి తవ్విన ప్రాంతంలో భారీగా గుంతలు కూడా ఏర్పడ్డాయి. రాత్రి సమయంలో ప్రయాణం చేసే వాహనాలకు పక్కనే గుంతలు ఉన్న విషయం గుర్తించడం కష్టంగా ఉంటుందని దీనివల్ల ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉందన్నారు. వైకాపా ప్రభుత్వంలో రహదారులను వేయడం లేదనే ఉద్దేశంతో, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక రహదారుల నిర్మాణాలపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి అందుకు అనుగుణంగా పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు అన్నారు. అయితే కింది స్థాయిలో కాంట్రాక్టర్లు, అధికారులు ఇష్టారాజ్యంగా నాణ్యతలేని పనులు చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తే చూస్తూ ఊరుకోమని, సీఎం చంద్రబాబు లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. ఈ విషయాన్ని త్వరలో సీఎం నారా చంద్రబాబునాయుడు దృష్టికి ఆధారాలతో సహా తీసుకెళ్తున్నామని, అవసరమైతే, ఈ పనుల నాణ్యత పై కోర్టును ఆశ్రయిస్తామని వెంకటేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విషయంపై ఆర్ అండ్ బి ఏ ఈ మనోహర్ ను వివరణ కోరగా, బీటీ రహదారి పనులు నాణ్యతతో చేశామని, పనులు పరీక్షించ వచ్చని, రహదారికి ఇరువైపులా అందుబాటులో ఉన్న మట్టిని ఉపయోగించవచ్చు అని అన్నారు. ఏది ఏమైనా మరోసారి రహదారి పనులను పర్యవేక్షిస్తామని అన్నారు.



## ఉద్యోగాలు పొందడంలో.. గురురాజ బ్యాంకింగ్ సెంటర్‌కే సాధ్యం

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- ఘనంగా గురురాజ పాఠశాలలో 23వ వార్షికోత్సవ వేడుకలు
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు







**నంద్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో నంద్యాల కేంద్రంగా ఎన్నో లక్షల మంది బ్యాంకు ఉద్యోగాలకు అవకాశం కల్పించిన ఏకైన సంస్థ గురురాఘవేంద్ర బ్యాకింగ్ కోచింగ్ సెంటర్ అని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీలో శ్రీగురురాజ ఇంగ్లీషు మీడియం పాఠశాల మైదానంలో 23వ వార్షికోత ్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలను అతిరథ మహారథుల సమక్షంలో ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈవేడుకలకు ముఖ్యఅతిథిగా వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ హాజరయి ఆయన చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముఖ్యఅతిధులుగా గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డా.పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి, శ్రీరామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.జి రవికృష్ణ, బా ్యకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలిరెడ్డి లు కలిసి 23వ వార్షికోత ్సవ సంచికను అవిష్కరించారు. ఈసందర ్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత శిఖరాలకు చేర్చేలా బోధన అందిస్తున్న గురురాజ విద్యాసంస ్థలకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో శిక్షణ అందిస్తు వారిలోని నైపుణ్యానికి మెరుగులు దిద్దుతున్నారని తెలిపారు. విద్యార్థుల ఉన్నతిని దృష్టిలో పెట్టుకొని మారుతున్న కాలాన్ని పరిగణలోకి తీసుకొని బోధన అందించడం గురురాజ పాఠశాలకే సాధ్యమన్నారు. రాష్ట్రంలోనే అత్యధికమార్కులు సాధించి రాష్ట్రానికే వన్నెతెచ్చిన పాఠశాల విద్యార్థులకు, గురువులకు అభినందనలు తెలిపారు. గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డా.పెద్దిరెడ్డి దస్తగిరి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో విద్యార్థులకు మంచి విద్యను అందించడమే కాకుండా వారి పురోగతిని మరింత మెరుగుపరుస్తున్నారన్నారు. గురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్‌ను స్థాపించి ఎన్నో లక్షల మంది నిరుద్యోగులకు బ్యాకింగ్‌రంగంలో ఎన్నో లక్షల మందికి ఉద్యోగాల కల్పించిన ఏకైక సంస్థ గురురాఘవేంద్రకే దక్కుతుందన్నారు. అది గమనించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయస్థాయిలో అవార్డులు అందజేశాయని గుర్తుచేశారు. చైర్మన్ దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ గురురాజ ఇంగ్లీషుమీడియం స్కూల్ 2002 సంవత ్సరంలో 120 మంది విద్యార్థులతో ప్రారంభించామని నేడు 23వ వార్షికోత ్సవం జరుపుకుంటున్నామంటే ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు తల్లిదండ్రులు, పూర్వవిద్యారు ్థల సహకారంతో నేడు వేలాది మంది విద్యార్థులకు విద్యావనంగా విరాజిల్లుతుందని ప్రతి విద్యార్థి అపురూపమే అన్నారు. అనంతరం పదవ తరగతిలో 590 అత్యధిక మార్కులు సాదించిన 7 మంది, 550కి పైగా 94 మంది, 500 మార్కులకు పైగా 214 మంది సాధించిన విద్యారు ్థలకు పారితోషికంతో పాటు మంత్రి చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. అదేవిధంగా ఐదు మంది పూర్వ విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

## పరిసరాల పరిశుభ్రతలో నంద్యాలను ఆదర్శంగా నిలపాలి

**: రాష్ట్రమం త్రి ఎన్ఎండి.ఫరూక్**

**నంద్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధి** నంద్యాలతో పాటు నియోజవర్గంలోని గ్రామగ్రామాన పరిసరాల పరిశు భ్రత పాటించి నంద్యాలను ఆదర్శంగా నిలపాలని రాష్ట్ర మంత్రి ఎన్ఎండి.ఫరూక్ పిలుపునిచ్చారు. నంద్యాల పార్కురోడ్డు సమీపంలో ఎన్టీఆర్ షాదీఖానా నందు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఉత్తర్వుల మేరకు స్వచ్ఛదివస్ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎన్ఎండి.ఫరూక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు అతిథులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో అందరు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు తడిచెత్తను, పొడిచెత్తను, హానికర చెత్తను విడివిడిగా చేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఇందులో బాల అకాడమి పాఠశాల విద్యార్థులు పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర దివస్ గురించి ప్రసంగించారు. రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్ చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ బీమనపల్లె పురందర్, 1వ వార్డు కౌన్సిలర్ పి.నాగార్జున, మున్సిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది, శానిటరీ సిబ్బది పాల్గొన్నారు.



# కేఎంసీలో ఘనంగా వైద్యవిజ్ఞాన సదస్సు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** కేఎంసీలో ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరిగింది. కర్నూలు మెడికల్ కళాశాల అంటే ఎంతో ప్రతే ్యకమైన అభిమానమని ఎందుకంటే నా రాజకీయ జీవితానికి పునాది ఇక్కడే పడ్డాయని మాజీ మంత్రి ఎంవి మైసూరారెడ్డి అన్నారు. శనివారం కర్నూలు మెడికల్ కళాశాల అల్యూమిని అసోసియేషన్ అర్గనైజింగ్ చైర్మన్ కుమారస్వామిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన వైద్య విజ్ఞాన సదస్సు మరియు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ 1966లో ఈ మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసించానని అప్పట్లో విద్యార్థి దశలో ఈకళాశాలలోనే నాయకత్వ లక్షణాలను నేర్చుకోవడం జరిగిందన్నారు. పేద ప్రజల ఎడల ఎల ప్రవర్తించాలని వారి కష్టాలు ఏంటి అన్నది కళాశాల విద్యార్థి దశలోనే నేర్చుకోవడం జరిగిందన్నారు. రిటైర్డు డిజిపి డా.టి నాయక్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా చారిత్రకంగా పౌరాణికంగా సంస్కృతిపరంగా ఎంతో అభివృద్ధి చెందిందని కరూ ్నలు మెడికల్ కళాశాలలో చదివి విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో రాణించడం ఇటీవల డా.నాగేశ్వర్‌రావుకు పద్మ విభూషన్ రావడం రాజకీయ రంగంలో ప్రభుత్వ రంగంలో




ఉన్నతస్థాయిలో పదవులు అలరించడం జరిగిందన్నారు. అమెరికాలో స్థిరపడ్డ డా.పి గురురాజా మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో వైద్యవిద్యతో పాటు వ్యక్తిత్వ విషయంలో ఎంతో నేర్చుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ రిజిష్టర్ డా.రమేష్, అడిషనల్ డైరెక్టర్ అఫ్‌మెడికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు నిత్యావసర కిట్లు పంపిణీ

**నంద్యాల టెక్కె, 15 ఫిబ్రవరి, ప్రభాతవార్త:** నంద్యాల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నంద్యాల పట్టణంలోని సెయింట్ లూక్స్‌లోని 30మంది దృష్టి లోప దివ్యాంగులకు నిత్యావసర కిట్లను అందజేశారు. నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం నిర్వహణలో మేడా దువాన్స్‌రామ్ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకుని నిత్యావసర కిట్లు, దోమల నివారణకు మస్కిటో కాయిల్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ దృష్టి లోపం ఉన్న దివ్యాంగులు లోపాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో బ్రెయిలీ లిపి సహకారంతో చక్కగా చదువుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. కృత్రిమ మేధతో హైదరాబాద్‌కు చెందిన కిమ్స్ ఆస్పత్రి వారు రూపొందించిన కళ్ళ అద్దాలు అంధులకు గొప్ప వరం కానున్నాయని త్వరలో దాతల సహకారంతో అవసరం ఉన్న పేద అంధ విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, మామిళ్ల నాగరాజు, మేడా చంద్రశేఖర్, హాస్టల్ నిర్వాహకులు చంద్రశేఖర్, చర్చిల్ తదితరులు పాల్గొన్నారు.

## అందరితోనే స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర సాధిస్తాం

**వెలుగోడు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**
ప్రతిఒక్కరు తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ కాలనీ, గ్రామాలు అదేవిధంగా చేసుకుంటే స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర సాధించుకోవచ్చని తహాశీల్దార్ శ్రీనివాసగౌడ్, ఎంపీడిఓ మధుసూదన్‌రెడ్డిలు అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. వారు స్వయంగా ఎంపీడిఓ కార్యాలయం స్థానిక పాతబస్టాండ్ ప్రాంతాల్లో స్వయంగా పొరకలు పట్టి శుభ్రం చేస్తు ప్రజలకు అవగాహన కలి ్పంచారు. అలాగే పొడి తడి చెత్తలు ఏ ఏ టబ్బులలో వేయాలని అనేవాటిపై అవగాహన కల్పించారు. వెలుగోడులో గ్రామ సర్పంచ్ జయపాల్ అధ్వర్యంలో గ్రామ ప్రత్యేక అధికారి ఏవో పవన్‌కుమార్ అన్ని గ్రామాల్లో ప్రజలతో స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్రకు అందరు కట్టుబడి ఉన్నామని తెలిపారు. అయా కార్యక్రమాల్లో ఈఓఆర్డీ మురారీ, వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి సుంకన్న, బోయరేవుల పిఎస్ నాగరాజు, అయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులపై అధిక పనిభారం

**- కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ నాయకుల వినతి**

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త;** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గత అనేక సంవత్సరాలుగా పారిశుద్ధ్య విభాగంలోనూ, ఇతర డిపార్ట్‌మెంట్లలో పనిచేస్తున్న సిబ్బంది సెక్యూరిటీ గార్డ్స్ పై, పారిశుద్ధ్య కార్మికులపై విపరీతమైన పనిభారం ఉందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు, అధ్యక్ష కార్యదర్శులు వై.టి.భీమేష్, బి.వెంకన్న అన్నారు. ఈ మేరకు శనివారం కార్మికుల సమక్షంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవీలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వంద లోపు పడకలు ఉన్న సందర్భంలో ఎంతమంది కార్మికులు పనిచేస్తుండేవారో, ప్రస్తుతం 400కు పైగా పడకలు ఏర్పడినా అదనంగా వార్డుల పరిధిని కూడా పెరగడం వల్ల కార్మికుకు తీవ్రమైన పనిభారం పెరిగిందన్నారు. దీంతో పడకలకు తగిన సిబ్బందిని ఏర్పాటు చేసి కార్మికులపై పడుతున్న పనిభారం తగ్గించాలని, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు ఉన్న వారి ఖాతాల్లో సక్రమంగా జమ చేయడం లేదన్నారు. అందువల్ల కార్మికులు పనిభారంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు సక్రమంగా ఉండేటట్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రం కోసం స్థల పరిశీలన

**కొత్తపల్లె, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** కొత్తపల్లె మండలంలోని శివపురం చెంచుగూడెంలో చెంచులకు గూడెంలోని మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్య ఉప కేంద్రం మంజూరు కావడంతో స్థలాన్ని పరిశీలించినట్లు ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి శనివారం తహాశీల్దార్ ఉమారాణితో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ శివపురం చెంచుగూడెంలో ఉన్న చెంచులకు వైద్యసేవలు అందించేందుకు ట్రైబల్‌గ్రూప్స్ (పీవిటిజి)మిషన్ నుంచి కన్జర్వేషన్ కం డెవలప్‌మెంట్ ప్రోగ్రామం (సిసిడిపి) కేంద్ర ప్రభుత్వ నిధులు సుమారు రూ.50 లక్షలతో సబ్‌సెంటర్ మంజూరు చేసిందన్నారు. ఇందులో భాగంగానే సబ్‌సెంటర్ ్కకు కావాల్సిన స్థలాన్ని పరిశీలించామన్నారు. దాతలు ఏవరైనా ఉంటే చెంచుగూడెం సమీపంలో స్థలాన్ని ఇవ్వాలని కోరారు. అలాగే అక్కడున్న ఫారెస్టు భూమిని పరిశీలించారు. ఈస్థల పరిశీలన నివేదికలు జిల్లా ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. అనంతరం శివపురం గ్రామ శివారులో పెట్రోల్ బంకు నిర్మాణాన్ని పరిశీలించామన్నారు. ఈనిర్మాణానికి సంబందించిన ధృవపత్రాలను పరిశీలించామన్నారు. ఈమె వెంట డిప్యూటి తహాశీల్దార్ పెద్దన్న, పెట్రోల్ బంకు నిర్వాహకులు లింగస్వామి గౌడ్, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

**చాగలమర్రి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** మండలంలోని కదిరిపురంతండాలో ఆళ్లగడ్డ శ్రీప్రణవి హాస్పిటల్ వారి ఆధర్యంలో శనివారం ఉచితవైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు ప్రణతి మాట్లాడుతూ సుమారు వందమంది గర్భిణీస్త్రీలకు, సంతానం లేని వారికి సంబంధించిన అన్ని రకాల వ్యాధులతో పాటు, బిపి, చక్కెర వ్యాధి గ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. గర్భిణీస్త్రీలు తీసుకోవవాల్సిన జాగ్రత్తలు, ఆహారాన్ని గురించి డా.రజిత వివరించారు. ఈ వైద్యశిబిరంలో డా.నరసింహప్రసాద్, రామ్లానాయక్, వెంకటేష్‌నాయక్, బిట్టునాయక్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ అవధూత రామిరెడ్డి తాత నెల అరాధన తిరునాల మహోత్సవాలు



**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** కల్లూరు శ్రీఅశ్వర్థ నారాయణస్వామి మందిరంలో శ్రీశ్రీశ్రీ అవధూత రామిరెడ్డి తాత నెల అరాధన తిరునాల మహోత్సవ కార్యక్రమం సందర ్భంగా రథోత ్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయి రథోత ్సవాన్ని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మల్లారెడ్డి మరియు వైసీపీ కర్నూలు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు మిడుతూరు శ్రీనివాసులు, సాపూరి వీరయ్య, విశ్వనాథ్‌రెడ్డి 28 వార్డు కార్పొరేటర్ నారాయణరెడ్డి భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**కొత్తపల్లె, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని తహాశీల్దార్ ఉమా రాణి సూచించారు. ఆమె శనివారం మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి అధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ ్ఛ దివస్ కార్యక్రమంపై అవగాహన రా ్యలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశు భ్రత ప్రతిఒక్కరు పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, వైద్యసిబ్బంది అయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు అందరూ కృషి చేయాలి:

**- ఎంఈఓ బ్రహ్మాం నాయక్**

**నంద్యాల టెక్కె, 15 ఫిబ్రవరి, ప్రభాతవార్త:** పరిసరాల పరిశు భ్రతకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని నంద్యాల ఎంఈఓ బ్రహ్మాం నాయక్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతినెలా 3వ శనివారం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ కార్యాలయ ప్రాంగణంలో పరిసరాలను శుభ్రం చేశారు. ఈసందర్భంగా ఎంఈఓ బ్రహ్మాం మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రతను ప్రజలను పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యంగా జీవించగలుగుతామని ప్రతి ఒక్కరు శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. తడిచెత్త, పొడి చెత్త మరియు విషపు వ్యర్థాలను వేర్వేరుగా విభజించి ఆకుపచ్చ, నీలం రంగు, ఎర్ర డబ్బాలలో వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఆర్పీలు మహమ్మద్ రఫీ, నవాజ్ బాషా, రాజశేఖర్, రత్నకుమారి, డీటీపీ నీరజ, అకౌంటెంట్ లింగమయ్య, మెసెంజర్ సామన్న తదితరులు పాల్గొన్నారు.

## కోటపాడులో చెత్తబుట్టల పంపిణీ

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా మండల టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి మరియు పంచాయతీ కార్యదర్శి అమరావతిల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలకు చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంట్లోని చెత్తాచెదారాన్ని బుట్టలల్లో వేసి పారిశుద్ధ్య కార్మికులకు అప్పగించాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం గ్రామంలోని ప్రజలందరి బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## నేడు కొలిమిగుండ్ల మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఉదయం 6గంటల నుండి 8గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ మండల ఇన్‌చార్జ్ ఏఈ లక్ష్మణసాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్ లైన్, మెయింటెనెన్స్ తదితర పనుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, వినియోగదారులు, పరిశ్రమ యజమానులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఆత్మకూరు, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండి చుట్టు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నంద్యాల జిల్లా క్రీడా శాఖాధికారి ఎంఎన్‌వి రాజు అన్నారు. శనివారం పట్టణంలోని కేవికే స్టేడియంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి ముఖ ్య అతిధిగా క్రీడాశాఖాధికారి హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉండడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. తడి చెత్త పొడి చెత్త వేరు వేరుగా చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆత్మకూరు స్టేడియం క్రీడా అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శంగా గుర్తింపు పొందడం సంతోషంగా ఉందన్నారు. ఆత్మకూరు స్టేడియంలో క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించిన శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, క్రీడా శిక్షకులు దేవానంద్, తైక్వాండో గౌరవ అధ్యక్షులు నాయబ్ సయ్యద్ అసదుల్లా, ఆత్మకూరు రైతు గౌరవ అధ్యక్షులు మోమిన్ మునీర్‌బాష, తైక్వాండో అసోసియేషన్ ఖాజా హుసేన్, లయన్‌బాబు, బాల్ బ్యాట్మింటన్ హరి యాదవ్, ఖోఖో శిక్షకులు మహెబుబ్, స్వాములు, నాగేశ్వరరావు, స్వాములు, డైరెక్టర్ పఠాన్ షాహిద్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.




## కరోనా కాలంలో పనిచేసిన కార్మికులను విదులోకి తీసుకోవాలి

**ఆత్మకూరు, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపాలిటిలో కరోనా కాలంలో పనిచేసిన కార్మికులను విదులోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రజాక్, రామ్ నాయక్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కరోనా సమయంలో ఆత్మకూరు మున్సిపాలిటిలో మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమీషనర్ కార్మికులను కొత్తగా పనిలోకి తీసుకొని పని చేయించుకోవడం జరిగిందన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటిలో కొత్తగా కాలనీ ఏర్పడడం కార్మికులు తక్కువగా ఉండటంతో ఉన్న కార్మికులపై పనిబారం పడుతుందన్నారు. పెరిగిన జనాభను దృష్టిలో పెట్టుకొని కొత్తగా ఏర్పడిన కాలనీలలో విధులు నిర్వహించాలంటే కార్మికుల సంఖ్య పెరగాలన్నారు. గతంలో కరోన సమయంలో పనిచేసిన కార్మికులను విదులోకి తీసుకోవాలని నిరాహర దీక్షలు చేసిన సందర్భంలో మున్సిపల్ చైర్మన్, కమీషనర్ కొత్తగా కార్మికులను తీసుకునే సమయంలో మీకు ఆ అవకాశం ఇస్తామని వాగ్దానం చేయడం జరిగిందన్నారు. కాబట్టి కరోన సమయంలో పనిచేసిన కార్మికులను విధులోకి తీసుకోవాలని కోరారు.

## పాణ్యం నియోజకవర్గ సమస్యలను పూర్తిచేస్తాను

**-ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి**

**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** పాణ్యం నియోజకవర్గ సమస్యలను పూర్తిచేస్తానని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. పాణ్యం గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు మాధవినగర్‌లో తమ గృహం నందు ఎమ్మెల్యే కా ్యంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ (ప్రజాసమస్యల పరిష్కారవేదిక) కార్యక్రమంలో పాల్గొని పాణ్యం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల సమస్యలు వినతిపత్రాల ద్వారా ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఈసందర్భంగా అర్బన్‌లో ఎక్కువ శాతం మురికి నీరు పోవడం లేదని, కాల్వలు శుభ్రం చేయడం లేదని మొదలగు వాటిపై ఆర్జీలు రావడం వాటిని త్వరితగతిన పరిష్కరిస్తానని ప్రజలకు హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగుపురుశోత్తమ్‌రెడ్డి, మంచాల కట్ట శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**ఉయ్యాలవాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ దివస్ కార్య క్రమాన్ని శనివారం ఉయ్యాలవాడ మండల ఎంపీడిఓ ఉమా మహేశ్వర్‌రావు ప్రారంభించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టు ఉండే ప్రదేశాల్లో ఎక్కువగా చెత్త చెదారం చేరడం ద్వారా వాటిలోక్రీములు దోమలు చేరి పరిసరాలను అపరిశుభ్రంగా తయారు చేస్తున్నాయి. వాటి ద్వారా దుర్వాసన వచ్చి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలంటే ఎక్కడపడితే అక్కడ చెత్తా చేదారం వేయకుండా చెత్తకుండిలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఎక్కువగా ఇళ్ళల్లో ఉండే మురికినీరును రోడ్లపైకి రానివ్వకండి అలారావడం వల్ల ప్రజల ఆరోగ్యాలు చేడిపోతాయన్నారు. గ్రామాలన్ని బాగుండాలనే ఉద్దేశ్యంతోనే కూటమి ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమం ప్రారంభించారన్నారు. ఎంపీడిఓ ఉమా మహేశ్వర్‌రావు ఈకార్యక్రమాన్ని విద్యారు ్థలతో ఎంపీడిఓ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటామని విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో తహాశీల్దార్ శ్రీనివాసులు, ఏపీఓ రవిప్రకాష్, సర్పంచ్ ఓబులేసు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు మృతి

**చాగలమర్రి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త :**
చాగలమర్రి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముల్లాఎంఎస్.అమీర్ శనివారం మృతిచెందారు. ఈయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కోలుకోలేక మృతిచెందారు. ఈయనదిఇ మొదటి నుంచి రాజకీయకుటుంబం. ఈయన తండ్రి ఎంఎస్.ఫయాజుద్దీన్ గతంలో చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీగా కొనసాగారు. ఈయన సోదరుడు ఎంఎస్.నిజాముద్దీన్ చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచుగా కొనసాగారు. ఈయన మృతి పట్ల పలువురు పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలియజేశారు.

## స్టేషన్ పరిసరాలను శుభ్రం చేసిన పోలీస్ సిబ్బంది

**క్రిష్ణగిరి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త**
స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ భారత్ ప్రోగ్రామ్‌లో బాగంగా శనివారం రోజు క్రిష్ణగిరి యస్.ఐ మల్లి కార్జున మరియు సిబ్బంది స్టేషన్ పరిసరాలను శుభ్రం చేశారు. స్టేషన్‌లో ఉన్నటువంటి రికార్డులను దుమ్ము దులిపి సరైన పద్దతిలో ఏర్పాటు చేశారు. అలాగే పనికిరాని చెత్త చెదా రంను పనికి పేపర్లను తీసివేశారు. అలాగే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పెరిగిన పిచ్చి మొ క్కలను పీకి కాల్చివేసినారు. మొక్కలకు నీరు నిలువ ఉండటానికి కుదుళ్లు ఏర్పాటు చేశా రు. ప్రతి ఒక్కరు స్వచ్ఛ ఆంధ్రలో బాగం కావాలని యస్.ఐ పిలుపు నిచ్చారు. దీని వలన అనేక ఉపయోగాలున్నాయి. మనసు ప్రశాంతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి క్రిమికీటకాలు ఉండవన్నారు. దీంతో వ్యాదులు దరిచేరవన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**- ఎంపీడిఓ వరలక్ష్మి**

**హాలహర్వి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త;** గ్రామాల్లో ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలకేంద్రమైన హాలహర్వి, గూళ్యం, చింతకుంట తదితర గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల ఎలాంటి వ్యాధులు వ్యాప్తి చెందవని ఆమె సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు డ్రెయినేజీ కాలువల్లో మురుగునీరు తొలగించి పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని ఆదేశించారు. దోమల వ్యాప్తి చెందకుండా దోమల నివారణ మందు స్ప్రే చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉలిగమ్మ, ఐసీడీఎస్ సూపర్‌ఐజర్ చందన, చంద్రావతి, పంచాయతీ కార్యదర్శులు నిరంజన్‌కుమార్, మంజునాథ్, రామాంజనేయులు శ్రీనివాసులు, ఎమ్మార్సీ మల్లన్నగౌడ్, సచివాలయ ఉద్యోగులు శాంతి, శ్రీదేవి, మేరీ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.పి శాంతికళ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ పరిసరాలను పరి శుభ్రం చేయించారు. ఈసంద ర ్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ్ల కలెక్టర్ అదేశాల మేరకు స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ప్రతినెల మూడవ శనివారాన్ని స్వచ్ఛత దివస్‌గా పరిగణిస్తు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, పట్టణ ఆరోగ్యకేంద్రాలు, హెల్త్ అండ్ వెల్నెస్స్ సెంటర్స్ నందు ఈకార్యక్రమం తప్పకుండా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ మీద ప్రతిజ్ఞ చేయించారు. కార్యాలయ పరిపాలన అధికారి డిఐపిఓ డా.నాగప్రసాద్, డిపిఎంఓ డా.ఉమా, సంచార వాహన క్లినిక్ జిల్లా నోడల్ అఫీసర్ డా.రఘు, డెమో శ్రీనివాసులు, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, డిపిహెచ్‌ఎన్ఓ అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## విద్యా ప్రమాదాల పై క్లస్టర్ సమావేశం

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె మరియు తిమ్మనాయునిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కొలిమిగుండ్ల ఎంఈవో అబ్దుల్ కలామ్ ఆధ్వర్యంలో శనివారం క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో అబ్దుల్ కలామ్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల క్రమశిక్షణ, పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కుల సాధనకై చేపట్టాల్సిన చర్యలు, మధ్యాహ్న భోజనం మొదలగు వాటి పై ఉపాధ్యాయులకు ఎంఈవో అబ్దుల్ కలామ్ అవగాహన కల్పించారు.

## ఆదోని దక్షిణ మండలాధ్యక్షులుగా పి.మహబూబ్‌బాషా

**- మహబూబ్‌బాషాను అభినందించిన బీజేపీ నాయకులు**

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం దక్షిణ మండలం అధ్యక్ష ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో క్రాంతినగర్ కాలనీకి చెందిన పి.మహబూబ్‌బాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మహబూబ్‌బాషా మాట్లాడుతూ ఆదోని పట్టణ సౌత్ మండల అధ్యక్షుడిగా నాకు అవకాశం కల్పించిన మా నాయకుడు, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథికి, జిల్లా పార్టీ అధ్యక్షులు రామకృష్ణ పరమహంస, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, జిల్లా ఎన్నికల పరిశీలకులు దేశాయ్ చంద్రన్న, బీజేపీ పార్టీ పెద్దలకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మలేకర్ ఆదోని 35వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, ఆదోని సెంట్రల్ అధ్యక్షులు తోవి నాగార్జున, సాదాపురం, మండలాధ్యక్షులు ఉషారాజ్ తదితరులు పాల్గొన్నారు. టెండెంట్ వెంకటేశ్వర్లు, విక్రంసింహారెడ్డి, డా.నరసింహులు, డా.మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప విద్యాశాఖాధికారి వెంకటరామిరెడ్డిని అభినందించిన ఉపాధ్యాయులు

**కోవెలకుంట్ల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**
కోవెలకుంట్ల మండల విద్యాశాఖాదికారిగా ఉన్న వెంకటరామిరెడ్డి డోన్ డివిజన్ ఉపవిద్యాశాఖాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు మండలంలోని ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు శనివారం అభినందించారు. కోవెలకుంట్లలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో క్లస్టర్ కాంప్లెక్సు సమావేశం అనంతరం వెంకటరామిరెడ్డిని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వెంకటసుబ్బయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనా ్నరు.

## వ్యాస రచన పోటీలల్లో విద్యార్థుల ప్రతిభ

**కోడుమూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**
కోడుమూరులో జరిగిన తిరుణాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలల్లో విద్యార్థులు ప్రతిభను చాటారు. ఈ పోటీలల్లో దాదాపు 200 మంది పట్టణంలోని ఆయా పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి సోషల్ మిడియాల వల్ల వచ్చే ప్రభావాల గురించి అనే అంశాలను ఇచ్చారు. వీటిపై విద్యార్థులు వారి పోటీ పడి ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీలల్లో స్థానిక శ్రీనివాస పాఠశాలకు చెందిన విద్యార్థులు మొదటి స్థానాన్ని నిఖిల, మూడవ స్థానాన్ని కె.శ్రీచరితలు సాధించారు. వ్యాసరచన పోటీలల్లో విద్యార్థుల కనబర్చిన ప్రతిభపై పాఠశాల మేనేజ్‌మెంట్ కె.లక్ష్మన్న, కె.ఇ విశ్వనాథ్‌గౌడ్, కె.సురేంద్రబాబు, ఉపాధ్యాయ బృందం వి.గిడ్డయ్య ఆచారి, బి.రంగన్న, కె.ఇ హరిప్రసాద్‌గౌడ్, కె.గిరి, టి.ప్రసన్న కుమార్, ఎస్.అన్వర్, బి.లక్ష్మన్న, ఎస్.శారద, రుక్సానలు అభినందించారు. అదే విధంగా సినియర్ విభాగంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలల్లో స్థానిక కె.వి.ఆర్ జూనియర్ కళాశాలల్లో మొదటి సంవతసరం చదువుతున్న ఎం.శ్రావణి కూడా సోషల్ మిడియాల వచ్చే ప్రభావాలపై నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానంను సంపాదించింది. సినియర్ విభాగంలో విద్యార్థి చూపిన ప్రతిభను చూసి కళాశాల డైరెక్టర్ గోట్ల శేఖర్, ఎం.కాశన్న, కళాశాల అద్యాపక బృందం అభినందించారు.

## నక్కలదిన్నెలో ఉత్సవమూర్తులకు ఘనంగా పూజలు

**రుద్రవరం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో ఉత్సవమూర్తులకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. అహోబిల లక్ష్మీనారసింహాస్వామి పార్వేట ఉత్సవాలో ్ల భాగంగా గ్రామంలో ముస్తాబుచేసిన అయా తెలుపులపై కొలువుతీరిన శ్రీజ్వాలానరసింహాస్వామి ప్రహ్లాదవరదస్వాములకు తెలుపుల యజమానులు కుటుంబ సభ్యులతో పూలమాలలు, కొబ్బరికాయలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నక్కలదిన్నె గ్రామంలో ఘనంగా పూజలందుకున్న పార్వేట పల్లకీ శనివారం రాత్రికి చందలూరు గ్రామం చేరుకుంది. గ్రామసమీపంలోకి పార్వేట పల్లకీ రాగానే గ్రామ సర ్పంచ్, రెవిన్యూ సిబ ్బంది, పంచాయితీ సిబ్బంది, గ్రామపెద్దలు, గ్రామస్థులు మేళతాళాలతో పల్లకీకి ఎదురేగి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి పార్వేట పల్లకీని గ్రామంలోకి ఘనంగా స్వాగతం పలికారు. పల్లకీ గ్రామంలోకి చేరుకోగానే గ్రామంలో ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొంది. ఈఉత్సవాల సందర ్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ వరప్రసాద్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా శ్రీదేవి, భూదేవి కళ్యాణానికి ఘనంగా ఏర్పాట్లు

**చాగలమర్రి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**
మండలంలోని మూడురాళ్లపల్లె గ్రామంలో ఈనెల 18న ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరకళ్యాణం అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు శనివారం గ్రామస్తులు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కళ్యాణానికి హాజరయ్యే భక్తులకు ఉదయం ఫలాహారం, మధాహ్నం అన్నప్రసాద వితరణ ఉంటుందని గ్రామస్తులు తెలిపారు..

బండలాగుడు పోటీలు: ఈనెల 18న శ్రీదేవి, భూదేవి, వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని పురస్కరించుకుని బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొను వారు ఎంట్రీఫీజు రూ.1000 చెల్లించాలన్నారు, గెలుపొందిన వృషభరాజములకు మొదటి బహుమతి చక్రం బీడి ప్రొపయిటర్, ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారి ముల్లాషబీర్ అహమ్మద్ 125సిసి హోండా షెయిన్ టువీలర్, రెండవ బహుమతి మూడురాళ్లపల్లె మోహన్‌రెడ్డి, ప్రొద్దుటూరు ఆయిల్‌మిల్ రామాంజనేయరెడ్డి 100 సిసి షెయిన్ టువీలర్, మూడవబహుమతి షేక్ అహమ్మద్ రఫీ రూ.45వేలు, నాలుగవ బహుమతి మదనేపల్లికిచెందిన వెంకటమోహన్‌రెడ్డి రూ.35వేలు, ఐదవ బహుమతి ఎంపిడిఓ సూర్యనారాయణరెడ్డి రూ.20వేలు, ఆరవ బహుమతి ప్రమోద్ ఆగ్రోటెక్ ప్రొద్దుటూరు రూ.15వేలు, ఏడవ బహుమతి గ్రోమోర్‌రఫీ గిఫ్ట్‌ను అందజేస్తారని నిర్వాహకులు వివరించారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వటం.. ఆర్థిక విధ్వంసమా

హోళగుంఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వడం ఆర్థిక విధ్వంసమా అని వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆలూరులోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలల కన్న గ్రామ స్వరాజ్యం, ప్రజలకు అన్ని ,గ్రామం లోనే సేవలు అందేలా గ్రామ సచివాలయంను నిర్మించడం ఆర్థిక విధ్వంసమా,రైతులకు గ్రామం లోనే భరోసా కలిపించే విదంగా రైతో భరోసా కేంద్రంను నిర్మించడం ఆర్థిక విధ్వంసమా, ప్రజలు ఆరోగ్యం గా ఉండాలని గ్రామం లోనే ఆరోగ్య సేవలు అందాలి అని విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మిచటం, ఫ్యామిలీ డాక్టర్,కాన్సెప్ట్ ఏర్పాటు చేయటం,ఆర్థిక విధ్వంసమా,గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లలు ఆంగ్లం విద్య ను ప్రవేశ పెట్టటం ఆర్థిక విధ్వంసమా, నాడు నేడు కింద ప్రయివేటు విద్యా సంస్థ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లో నూతన భావనాలు, నాన్యతమైన విద్యను ఇవ్వటం ఆర్థిక విధ్వంసమా,పేద పిల్లలు చదవాలని అమ్మవడి వేయటం ఆర్థిక విధ్వంసమా, రాష్ట్రం లోనే కనివిని ఎరగని విదంగా 17 ప్రభుత్వ వైద్య ఆసుపత్రి మరియు వైద్య కళాశాల లు నిర్మించటం లో ఆర్థిక విధ్వంసమా, పేద ప్రజలు కోసం ఆరోగ్య శ్రీ కింద 25 లక్షలు వరకు ఖర్చు అయ్యే వరకు ఉచితంగా ఇవ్వటం ఆర్థిక విధ్వంసమా,జగనన్న పాలనలో 2.73 లక్షల కోట్లు సంక్షేమ పథకాలు ద్వారా పేద ప్రజలకు అందించటం అర్ధక విధ్వంసమా, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ లో కేవలం పెన్షన్ పథం మాత్రమే అములు చేసారు, మిగతా వాటి ఊసే లేదు, సంపద సృష్టిస్తా అన్న చంద్రబాబు గారు సంపద ఎలా సృష్టి స్తాడో చెప్పటం లేదు, రాయలసీమ సాగునీరు త్రాగునీరు ఇబ్బందులు గూర్చి ద్రుష్టి పెట్టటం లేదు, రాష్ట్రం లో అత్యంత వెనుక బడిన ఆలూరు తాలుక అభివృద్ధి పై ఏలాంటి ద్రుష్టి పెట్టటం లేదు ఆలూరు నియోజకవర్గం అంత త్రాగు నీరు లేక అవస్థలు పడుతున్నారు, అత్యధికంగా వర్షం పై ఆధార పడే పరిస్థితి ఉంది సరైన సాగునీరు లేక వలస వెళ్లి పక్క రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి ఉంది అని కూటమి ప్రభుత్వం పై విరుచుక పడ్డ వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్ర రెడ్డి. ఈ కార్యక్రమం లో తెర్నేకల్ గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్,కొత్తకాప శేషాద్రి రెడ్డి,వైసిపి సీనియర్ నాయుకులు హాలిగేరి వెంకట్ రెడ్డి, ఎల్లర్తి అశోక్ రెడ్డి,మోదీన్, యండి హళ్లి మల్లికార్జున రెడ్డి, తిక్కన,ప్రకాష్ రెడ్డి, రంగస్వామి, యువ నాయుకులు ప్రవీణ్, పులి నరేష్ తదితరులు పాల్గున్నారు

# కాంప్లెక్స్ సమావేశాలకు వెళ్ళకుండా అడ్డు...

**: పోలీసుల చొరవతో సహకరించిన గ్రామస్తులు...**



**హోళగుంద ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇంగలదహాల్ గ్రామంలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను కాంప్లెక్స్ గా యథావిధిగా కొనసాగించాలని ఇంగలదహాల్, ఎం.డి.హళ్లి.పెద్ద గోనెహాల్, వందవాగిలి,గజ్జెహళ్లి పాఠశాల విద్యాకమిటి సభ్యులు గ్రామ సర్పంచ్ లు గ్రామ పెద్దలు యూత్ సభ్యులు కోరుతూ ఈ రోజు జరిగే కాంప్లెక్స్ సమావేశానికి వెళ్ళకుండా ఉండాలని ఇంగలదహాల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వినతిపత్రాలు అందజేసి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.ఉపాధ్యాయులను సమావేశాలకు వెళ్ళకుండా అడ్డుకోవడంతో ఎలాగైనా సమావేశానికి హాజరు కావాలని కోరడంతో పోలీసుల సహకారంతో వెళ్లడం జరిగింది. కానీ ఎస్ఐ బలనరసింహులు ఎం.ఈ.ఓ మరియు డి.ఈ.ఓ లతో మాట్లాడివ్వడం జరిగింది.ఈ పాఠశాల కూడా చాలా పురాతన మైనది అలాగే 7.65 ఎకరాల విస్తీర్ణంలో ఉంది అలాగే గదులు అన్ని విధాలుగా అనుకూలంగా ఉంది అని తెలియజేశారు. డి.ఈ.ఓ కూడా సానుకూలంగా స్పందించి పాఠశాలను ఒకసారి ఒక టీం గా ఏర్పడి పాఠశాలను పరిశీలిస్తం అని ఆ తరువాతనే ఏ నిర్ణయం ఐన తీసుకుంటామ అని తెలియజేశారు.అని మాట్లాడారు.అదేవిధంగ కాంప్లెక్స్ ను యథావిధిగా కొనసాగించక పోతే అన్ని గ్రామస్తులను కలుపుకుని ప్రభుత్వ కార్యాలయాల ముట్టడిస్తాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామల సర్పంచ్ లు వెంకటరామిరెడ్డి,శేషప్ప, ప్రమీదవతమ్మ ఎంపీటీసీ మల్లికార్జున పాఠశాల విద్యాకమిటి ఛైర్మన్ లు ఉరుకుందు,దస్తగిరి,మహేష్,కొండయ్య,సునీత,విరేష్ గ్రామ పెద్దలు శ్రీకాంత్ రెడ్డి ఉల్లేష్, హనుమంతు,మల్లేష్,ఈరన్న,యూత్ అసోసియేషన్ సభ్యులు శేఖర్,బోడి,రఫీ, మహనంది, హనుమంతు,రాజు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గాజులదిన్నె ప్రాజెక్టు ముంపు భూమిల రైతులకు న్యాయం చేయండి

గోనెగండ్ల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



స్వచ ్ఛఆంధ్ర,స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి విచ్చేసినటువంటి జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషాకు గాజులదిన్నె ప్రాజెక్టు ముంపు భూముల రైతులు,మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, టి.రమేష్‌నాయుడు తమకు న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజులదిన్నె ప్రాజెక్టు ముంపు భూమి రైతుల గురించి కలెక్టర్‌కు తెలిపారు.గాజులదిన్నె ప్రాజెక్టు ఒక మీటరు ఎత్తు గత ప్రభుత్వం లో పెంచడంతో రైతులు కోల్పోయినటువంటి భూములకు ఎటువంటి పరిహారం చెల్లించకుండా రైతులను ఇబ్బంది పాలు చేయడం జరిగింది.రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి 98 జీవో ప్రకారం ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలి,అలాగే భూమి కోల్పోయిన వారికి భూమి కీ భూమి కూడా మంజూరు చేయలవసిందిగా రైతులు కోరారు.భూములు కోల్పోయిన రైతులకు భూమికి తగిన పరిహారం చెల్లించాలని కలెక్టర్‌కి వినతి పత్రం ద్వారా తెలపడం జరిగింది. కలెక్టర్ స్పందించి భూమి కోల్పోయినటువంటి రైతుల భూములకు తగిన పరిహారం చెల్లించే విధంగా ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు ఆదేశించారు.ముంపు రైతులు గొల్ల కౌలుట్లయ్య,వెంకటేశ్వరరెడ్డి,ఉప్పరి వెంకటేష్,ఉప్పరి నాగరాజు,మాదిగ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు పకడ్బందీగా చేపట్టాలి..!

**– వలసలు పోవద్దు..చేసినంత పని కల్పిస్తాం.. –ఉపాధి పనులను పరిశీలించిన ఏపిఓ చంద్రశేఖర్**

పెద్దకడుబూరు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త



మండలంలో వివిధ గ్రామాల్లో అమలవుతున్న ఉపాధి పనులను టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,సీనియర్ మేటీలు పకడ్బందీగా చేపట్టాలని పక్కాగా కొలతలు తీసి కూలీలకు పనికి తగ్గ వేతనం అందేలా చూడాలని ఏపిఓ చంద్రశేఖర్ ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బందిని కోరారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో అమలవుతున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. కొంతసేపు కూలీలతో పనుల విషయమై చర్చించారు. ప్రతిఒక్కరు ఉపాధి పనులకు రావాలని ఎంతమంది పనికి వచ్చినా అంతమందికి పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఉపాధి పనులపై కూలీలకు ఎలాంటి అపోహలు వద్దని ప్రతిఒక్కరికి పనికి తగ్గ వేతనం చెల్లిస్తామని భరోసా ఇచ్చారు. ఎవ్వరు కూడా వలసలు పోకుండ సొంత గ్రామంలోనే ఉపాధి పనులకు రావాలన్నారు. పనులకు వచ్చే కూలీలకు మాత్రమే మస్టరులో హాజరు వేయాలని పనికి రాని వారికి హాజరు వేస్తే పనికి వచ్చే కూలీలు నష్టపోతారని ఈ విషయాన్ని ఫీల్డ్ అసిస్టెంట్లు గుర్తుంచుకోవాలన్నారు. పనుల్లో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేటీ అంజి,టెక్నికల్ అసిస్టెంట్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంబదహాల్‌లో తీవ్ర నీటి ఎద్దడి..

**– బోర్లు ఎండిపోతున్నా నాయకులు పట్టించుకోవడం లేదు**

పెద్దకడుబూరు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త

మండల పరిధిలో కంబదహాల్ గ్రామంలో వేసవి ఆరంభంలోనే తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని బోర్లు ఎండిపోతున్నా అధికారులు కానీ,ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు ఖాజా,కృష్ణలు అన్నారు. శనివారం గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలని సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంబదహాల్ గ్రామంలో ప్రజలు గుక్కెడు మంచి నీళ్ల కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారని బోర్లలో నీరు రాకపోవడం వల్ల ప్రైవేటు ప్లాంట్‌ల ద్వారా డబ్బులు పెట్టి నీటిని తెచ్చుకుని తాగాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. వేసవి ఆరంభంలోనే నీటి సమస్య తీవ్రంగా ఉంటే ఏప్రిల్,మే నెలల్లో ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,అధికార పార్టీ నాయకులు స్పందించి కొత్త బోర్లు వేయించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ భాగంగా శుభ్రం చేసిన అధికారులు

**పత్తికొండ,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** పట్టణంలోని ట్రెజరీ కార్యాలయం ఆవరణంలో చేపట్టిన స్వచ్ఛ -ఆంధ్ర, స్వచ్ఛ దివాస్‌లో భాగంగా సబ్ ట్రెజర అధికారి ఉమాదేవి చెత్తను ఊడ్చి శుభ్రపరిచారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్జీవో అధ్యక్షుడు సాయిబాబ, సిబ్బంది వెంకటరమణ,ప్రవీణ్, చాంద్‌బాషా,పెన్స్ నర్స్ అధ్యక్షుడు జయరాములు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

**ఆస్పరి,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాలలో జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపివో రామక్రిష్ణ తెలిపారు. శనివారం మండల పరిధిలోని జోహారాపురం గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించి కొలతలు చూసి మస్టర్‌ను తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో మొత్తం 14068 జాబ్ కార్డులు ఉన్నాయని, ప్రస్తుతం దాదాపు 2 వేల మంది ఉపాధి పనులను వినియోగించుకుంటున్నారని, జాబ్‌కార్డులు ఉండి పనులు కోరితే ప్రతి ఒక్కరికి ఉపాది పనులు కల్పిస్తామని ఆయన తెలిపారు. అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం పని చేస్తే కోజుకు 280 నుంచి 300 వరకు పడుతుందనిసూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వలసలు వెళ్ళకుండా ఉండేందుకు ఉపాధి పనులు కల్పిస్తున్నదని ఫీల్డు అసిస్టెంట్‌లు జాగ్రత్తగా ఉంటు పనులు కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ కౌలుట్ల అసిస్టెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెత్తకుప్పలు లేని సమాజం కోసం అందరు కృషిచేయాలి

**– మండల ప్రత్యేక అధికారి**

**రుద్రవరం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**



గ్రామాల్లో చెత్తకుప్పలు లేని సమాజం కోసం అందరు కృషిచేయాలని మండల ప్రత్యేక అధికారి యు నాగరాజు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు మండల కేంద్రమైన రుద్రవరంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి అమ్మవారిశాల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో, హోటల్స్‌లో తోపుడు బండ్ల వద్ద తడి పొడి చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారికి సూచించారు. డొంకలో మురికికుంటను పరిశీలించి మురికిని తొలగించి డ్రైన్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. అనంతరం మండలంలోని యల్లావత్తుల, చిన్నకంబలూరు గ్రామాల్లోని సచివాలయాలను సందర్శించి స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంపై సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మబ్బు బాలస్వామి, ఇంచార్జీ ఎంపీడిఓ, ఏవో సుబ్రమణ్యం, ఎంఈఓ-2 లక్ష్మీ, ఇంచార్జీ ఇవోఆర్డీ సుబ్బారావు, పీఆర్ఏఈ కమాల్ సాహేబ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సుబ్రమణ్యం, సీనియర్ అసిస్టెంట్ షడ్రక్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, టిడిపి నాయకులు కోలా గురుమూర్తి, అల్లడి చంద్రశేఖర్‌యాదవ్, కొమ్మలపాటి రాజారావు, గ్రామ సర్పంచ్ భర్త బైరి బ్రహ్మం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో శ్రీశాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ

**నంద్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయిలో జేసిబోస్ మెడికల్ అస్టిట్యూడ్ టెస్ట ఒలంపియాడ్ పరీక్షల్లో నంద్యాల క్రాంతినగర్‌కు చెందిన శ్రీశాంతినికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబరుస్తు ఉత్తమ ర్యాంకులు సాధించారు. 6వ తరగతి విద్యార్థి కార్తీక్ మూడవ ర్యాంకు, 7వ తరగతి విద్యార్థి సంతోష్ రాష్ట్రస్థాయిలో రెండవర్యాంకు సాధించారు. విద్యార్థుల అద్భుతమైన ప్రతిభను గమనించి పాఠశాల చైర్మన్ సుధాకర్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అత్యధిక ర్యాంకులు సాధించి విద్యార్థులకు మెమోంటోలు, ప్రశంసపత్రాలు అందజేశారు.ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తమ కృషిపట్టుదల మరియు సైన్స్ మెడికల్ రంగంపై అసక్తితో ఈ గొప్ప విజయాన్ని సాధించారన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి ఈవిజయానికి దోహదం చేశాయన్నారు. ఈవిజయంతో శాంతినికేతన్ పాఠశాల ప్రతిష్ట మరింత పెరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన సంతోష్, కార్తీక్ తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులపై అధిక పనిభారం

**– కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ నాయకుల వినతి**

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త;** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గత అనేక సంవత్సరాలుగా పారిశుద్ధ్య విభాగంలోనూ, ఇతర డిపార్ట్‌మెంట్లలో పనిచేస్తున్న సిబ్బంది సెక్యూరిటీ గార్డ్స్‌పై, పారిశుద్ధ్య కార్మికులపై విపరీతమైన పనిభారం ఉందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు, అధ్యక్ష కార్యదర్శులు వై.టి.భీమేష్, బి.వెంకన్న అన్నారు. ఈ మేరకు శనివారం కార్మికుల సమక్షంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవీలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వంద లోపు పడకలు ఉన్న సందర్భంలో ఎంతమంది కార్మికులు పనిచేస్తుండేవారో, ప్రస్తుతం 400కు పైగా పడకలు ఏర్పడినా అదనంగా వార్డుల పరిధిని కూడా పెరగడం వల్ల కార్మికుకు తీవ్రమైన పనిభారం పెరిగిందన్నారు. దీంతో పడకలకు తగిన సిబ్బందిని ఏర్పాటు చేసి కార్మికులపై పడుతున్న పనిభారం తగ్గించాలని, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు ఉన్న వారి ఖాతాల్లో సక్రమంగా జమ చేయడం లేదన్నారు. అందువల్ల కార్మికులు పనిభారంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు సక్రమంగా ఉండేటట్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# విజయవంతమైన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా

కోవెలకుంట్ల, పిబ్రవరి 15,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు నెలలో మూడవ శనివారమున స్వర్ణాంధ్ర, స్వచ్ఛ అంధ్రా కార్యక్రముల కోవెలకుంట్ల పట్టణంలోని అన్ని కార్యాలయాలు, పాఠశాలల్లో విజయవంతము అయింది. అందులో బాగంగా పట్టణంలోని ప్రభుత్వం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులె ర్యాలీ చేపట్టారు. అనంతరము ఈఓ ప్రకాశ్ నాయుడు నేతృత్వంలో వీదులరు శుబ్రము చేశారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో యండిపిఓ వరప్రసాదు, నేతృత్వలో ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ మహమ్మద్ టర్కి భాష నేతృత్వంలో సిర్కిల్ .పోలీసులు స్టేషన్‌లో సిఐ హనుమంతనాయక్, యస్ఐ మల్లికార్జునరెడ్డి నేతృత్వవంలో రెవెన్యుకార్యాలయం అవరణంలో తహశీలుదారు ప్రవీన్‌కుమారరెడ్డి నేతృత్వంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎడిఎ సుదాకరు నేతృత్వంలో విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎడిఈ సతీష్‌కుమారరెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం అసుపత్రిలో డాక్టరు చంద్రశేఖరరెడ్డి నేతృత్వంలో స్వర్ణాంద్రా స్వచ్ఛ అంద్రా కార్యాక్రములు చేపట్టారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**నందికొట్కూరు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ-ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్.ఆర్.సునీత ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ సౌజన్యంతో కళాశాల ప్రాంగణంలో శుభ్ర పరిచి అనంతరం మొక్కలను నాటారు. అధ్యాపకులు, అధ్యాపకేతరులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులచే ఆంధ్ర రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చడానికి పాటు పడుతామని ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నోడల్ ఆఫీసర్ డాక్టర్.ఎం.అన్వర్‌హుస్సేన్, ఎన్ఎస్ఎస్ అధికారి ఖాజాహుస్సేన్, ఎకనామిక్స్ అధ్యాపకురాలు లక్ష్మీదేవి, ఫిజకల్ డైరెక్టర్ ఎస్.ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వలసలు వద్దు..బడి ముద్దు..

**–వలసలు ఆపాలంటూ విద్యార్థుల ర్యాలీ..**



**కోసిగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** చదువుకునే వయసులో వలసలు వెళ్లరాదని వలసలు వద్దు..బడి ముద్దు అంటూ విద్యార్థులు నినాదిస్తూ ర్యాలీని నిర్వహించారు.. శనివారం ఎంఈవోలుమొయినుద్దిన్, శోభారాణి అధ్యక్షతన స్థానికి బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు వలసలు పోరాదంటూబడికి రావాలంటూ గ్రామ పురవీధుల గుండా ర్యాలీని నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎంఈవోలు మొయినుద్దిన్, శోబారాణిలు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు.. ముఖ్యంగా డొక్కసీతమ్మమధ్యాహ్న భోజనం రుచికరంగా పెడుతోందని తెలిపారు..ఎంతో శ్రద్దతో చదువులు చెప్పుతున్నప్పుడు ఎందుకు వలసలు వెళ్తారనా న్నరు.. పిల్లలందరుబడిలో చేరి మంచి చదువులు చదవాలనా న్నరు.. వలసలు వెళ్లి చదువుకు దూరం కాకూడదని, విద్యాశాఖ ద్వారా ఎన్నో సంక్షేమ ప్రయోజనాలు అందించిపై చదువులకు పంపడం జరుగుతుందన్నారు.. కావున పిల్లలను వలసలకు తీసుకెళ్లకుండా బడికి పంపాలని తల్లిదండ్రులను కోరారు.. ఈ ర్యాలీలోబాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొనా న్నరు..

మధ్యాహ్న భోజనం తనిఖీ: బాలుర ఉన ్నత పాఠశాలలో వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఎంఈవోలు మొయినుద్దిన్, శోభారాణిలు తనిఖీ చేసారు.. పాఠశాల హెచ్ఎం.ఖలీల్‌అహ్మద్‌తో కలసి వారు వంటశాలలో వండుతున్న ఆహారాన్ని రుచి చూసారు.. ఆకుకూరలతో చేసి భోజనంతో పాటు పప్పు, సాంబరులను రుచి చూసారు.ఇంకా చెక్కిలు, ఇతర తిండి పదార్థాలను చూసి తృప్తి చెందారు.. పిల్లలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా భోజనాన్ని అందించాలని వంట నిరా ్వహకులకుసూచించారు.. నాణ్యమైన భోజనంతో పాటు వంటశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు..

# స్వచ్ఛ ఆంధ్రాకు సహకరించండి

**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఎంపిడిఓ నాగరాజు స్వామి కోరారు. శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఎంపిడిఓ ఆధ్వర్యంలో హోటల్ యజమానులకు,దుకాణాలకు తడి,పొడి చెత్తను వేరు చేసే డబ్బాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడబడితే అక్కడ చెత్తను పారేసి ప్రజలకు ఇబ్బంది కలిగించరాదని ముఖ్యంగా హోటల్ వాళ్లు తమ హోటళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే చర్యలు తప్పవన్నారు. తడి చెత్త,పొడి చెత్తను వేరువేరుగా డబ్బాల్లో వేసి మీ ముందుకు వచ్చే పంచాయతీ ట్రాక్టర్లలోకి చెత్తను పారవేయాలన్నారు. ఈ చెత్తను మొత్తం ఊరు బయట ఉన్న డంప్ యార్డుకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి జయరాముడు,ఏపిఓ చంద్రశేఖర్,గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి,అంగన్‌వాడి సిబ్బంది,ఆశావర్కర్లు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే కంబదహాల్ గ్రామంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దస్తగిరి,టిడిపి నాయకులు మునెప్ప,మధు,మురళీకృష్ణ యూత్ సభ్యులు తదితర గ్రామ పెద్దలు పాల్గొని ప్రజలకు స్వచ్ఛాంధ్రపై అవగాహన కల్పించారు.

# ఆల్ ఇండియా రేడియో రైతు దివాస్ లో రైతుకు అవకాశం

**నందికొట్కూరు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** ఆల్ ఇండియా రేడియో స్టేషన్ కర్నూలులో నిర్వహించిన రేడియో రైతు దివస్ కార్యక్రమంలో నందికొట్కూరుకు చెందిన గుజ్జుల గౌరీశ్వరనాయుడుకు అవకాశం దక్కింది. శనివారం జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఆయన రైతుల ససమ్యలు, సాంకేతిక వ్యవసాయ పద్దతులు,ప్రభుత్వ ప్రోత్సాహాలు,మరియు రైతు సంక్షేమానికి అవసరమైన చర్యలు గురించి తన అభిప్రాయాలన వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభివృద్ధి కొరకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రోతా ్సహించాలని ఆయన కోరారు.

# కృత్రిమ ఎరువుల ద్వారా రైతులకు అధిక దిగుబడి

**: చిప్పగిరిలో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు ప్రారంభం**

**: వ్యర్థ పదార్థాలను దూరంగా ఉంచండి ఎంపీడీవో అల్లా బకాస్**



**చిప్పగిరి, ఫిబ్రవరి, 15, ప్రభాతవార్త :** కృత్రిమ ఎరువుల ద్వారా రైతులు అధిక దిగుబడి సాధించవచ్చునని ఎంపీడీవో అల్లా బకాష్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన చిప్పగిరి లో గ్రామ సర్పంచ్ దాసరి గోవింద రాజులు అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్ ప్రమీల ఆధ్వర్యంలో ఎస్ డబ్ల్యూ పి సి షెడ్డు ప్రారంభించారు. గ్రామ ఎంపీటీసీ ఎల్లంకి రజిని, టిడిపి నాయకులు జనార్ధన్ స్వామి, బోగేష్ స్వామి ఉపాధి కూలీలు మొదటగా షెడ్డును టెంకాయ కొట్టి ప్రారంభించారు. అధికారులు, నాయకులు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామాలలో ప్రజలు తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి అంటువ్యాధులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాటి వల్ల కలిగే ప్రయోజనాలను, కలిగే నష్టాలను కూడా తెలియజేశారు. ఈరోజు ఎస్డబ్ల్యు సెడ్ ఒక పండుగ వాతావరణంలో ప్రారంభించడం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం చెట్లను నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పవన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పావని, మహిళా పోలీస్ రేణుకమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ రఘు, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యన్నదాన వితరణ పథకంనకు దాత విరాళం

శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి15, ప్రభాతవార్త

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు రంగారెడ్డి వాస్తవ్యులు బోరెడ్డి మల్లికార్జునరెడ్డి అనుదాతలు రూ.1,00,541/-ల విరాళమును శనివారంనాడు ఏఈఓ స్వాములుకు అందజేసారు.విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

# ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్స్

**పాములపాడు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** పాములపాడు ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శనివారం ప్రాక్టికల్స్ ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వృక్షశాస్త్రం ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 13 మంది, ఏపీ మోడల్‌స్కూల్ కళాశాల విద్యార్థులు 30 మంది హాజరయినట్లు తెలిపారు. ఉదయం మొదటి బ్యాచ్ 20 మంది, మధ్యాహ్నం రెండవ బ్యాచ్‌లో 23 మంది విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు హాజరయినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

# గూడూరులో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్

**గూడూరు,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గూడూరు పట్టణంలో శనివారం నగర పంచాయతీ పాలక వర్గం సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ అధికారులంతా పట్టణంలో పలు చోట్ల పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం నగర పంచాయతీ కమీషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రజలంతా పరిశుభ్రతపై తమ వంతు బాధ్యతగా గుర్తించుకోవాలని సూచించారు. ఎవ్వరి ఇంటి వారు పరసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు రావన్నారు. అనంతరం పాలకవర్గం,నగర పంచాయతీ అధికారులతో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నగర పంచాయతీ కమీషనర్ జులపాల వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్లు అస్లాం,లక్ష్మన్న,కౌన్సిలర్లు ఖలీల్,నందకిశోర్,టీచర్ కిశోర్,డ్రైవర్ మద్దిలేటి,కో ఆప్షన్ మెంబర్ మదర్,వైకాపా నాయకులు పత్తిరంగడు,సత్యాలు,దండు శ్రీను,చికెన్ వలి,షేక్షావలి,మౌలాలి,కొండిగిరి గిడ్డయ్య,సింగనిగేరి చిన్న గిడ్డయ్య,పాముల రంగన్న,సుధాకర్,పంచర్ షాప్ షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

**కమీషనర్‌ను సన్మానించిన పాలక వర్గం సభ్యులు :** గూడూరు నగర పంచాయతీ కమీషనర్‌గా రమేష్ బాబు బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులంతా శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైఎస్ చైర్మన్ అస్లాంలు మాట్లాడుతూ పట్టణంలో తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో పలు చోట్ల రోడ్లు,మురికి కాల్వల సమస్యలు ఉన్నాయని వీటిపై పర్యవేక్షించి అవసరమైన వాటికి వెంటనే పనులు చేపట్టాలని కోరారు.

# అరికెర గ్రామాన్ని సందర్శించిన ఎస్ఐ

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:**

ప్రజలతో మమేకమై గ్రామాల్లో ఏమైనా రాజకీయపరంగా కక్షలు ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆలూరు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలియజేశారు. శనివారం ఎస్ఐ దిలీప్ కుమార్ మండల పరిధిలోని అరికెర గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రాజకీయపరంగా రెచ్చగొట్టే చర్యలు, కక్షలు ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని అలాగే సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టడం చేయరాదని, ఎవరైనా రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల బారినపడితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1903కు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు. అయితే గ్రామంలో మట్కా, పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే రాత్రి సమయంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలో సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు.

# ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** గ్రామాల్లో ప్రతిఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆళ్లగడ్డ ఎంపీడిఓ మహబూబ్ ఖాన్ తెలిపారు. శనివారం ఆళ్లగడ్డ మండలంలోని కోటకందుకూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంద్ర స్వరా ్ణంధ్ర కార్యక్రమం ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలన్నారు. ప్రజలు తడి చెత్త పొడి చెత్తలను వేరు వేరు డబ్బాల్లో వేయాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌లో భాగంగా వీధులు, డ్రైన్లు , ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మండల అధికారులు, గ్రామసర ్పంచ్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

**ఆదోని పురపాలక సంఘం**

ఆర్.ఓ.సి.నెం.807/2015/ఏ1 **బహిరంగ వేలం ప్రకటన** తేది: 14-02-2025


ఆదోని పురపాలక సంఘమునకు చెందిన మినీ స్టేడియం ప్రక్కన యస్.బి.ఐ. బ్యాంక్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం నందు 1 షాపు కొత్తగా నిర్మాణము చేయుటకు గుడ్ విల్ క్రింద కొత్తగా నిర్మాణము చేయుటకు వాటిని బహిరంగ ఏలం వేయుటకు కౌన్సిల్ వారు ఆమోదము తెలిపియున్నారు. గెజిట్ నోటిఫికేషన్ నందు పొందు పరిచిన షరతులు లోబడి గుడ్ విల్ ఆక్షన్ క్రింద షాపు లీజు ద్వారా పొందుటకు వాటికి తేది: 22-02-2025న ఉదయం 11:00 గంటలకు మునిసిపల్ కార్యాలయము నందు బహిరంగ వేలము వేయబడును వేలము నందు పాల్గొనదలచిన వారు ఈ క్రింది తెలిపిన విధముగా సోల్వేన్సీ సర్టిఫికేట్ మరియు డిపాజిట్ చెల్లించి పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.

| వ. నెం. | షాపు రూముల వివరములు | నెలసరి బాడుగ రూ. | ధరావత్తు మొత్తం రూ. | హాజరు పరచవలసిన సాల్వెన్సీ వెలువ రూ. |
|---|---|---|---|---|
| 1. | మినీ స్టేడియం ప్రక్కన గల ఖాళీ స్థలం నందు 1 షాపు రూము గుడ్ విల్ క్రింద క్రొత్తగా నిర్మాణము చేయుటకు (12 X 26) | 4,000.00 | 2,00,000.00 | 3,00,000.00 |

కమిషనర్, ఆదోని పురపాలక సంఘము

# వైకాపా నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదు

**: మాజీ ఎంఎల్ఏలు శిల్పచక్రపాణిరెడ్డి, శిల్పారవికిషోర్‌రెడ్డి**



**నంద్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధి**
కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత వైకాపా నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తూ అన్యాయంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ శిల్పచక్రపాణిరెడ్డి, నంద్యాల మాజీ ఎంఎల్ఏ శిల్ప రవిచంద్రకిషోర్‌రెడ్డిలు పేర్కొన్నారు. వారు నంద్యాల డిఎస్‌పి మందజావలిని మర్యాదపూర్వకంగా కలిసి నంద్యాల నియోజకవర్గంలో చోటు చేసుకున్న పరిస్థితులను వివరించారు. నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తే అడ్డుకునేందుకు సిద్దంగా ఉన్నామని తెలియజేశారు. శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గం బండిఆత్మకూరు మండలం చిన్నదేవళాపురం గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త రైతుపుల్లయ్య తనను టిడిపి నాయకుడు రామలింగారెడ్డి ఎంఎల్ఏ ప్రోద్బలంతో వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన అంశాన్ని గుర్తుచేశారు. పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడుతూ సెల్ఫీ వీడియోలను సోషల్‌మీడియాలో పోస్టు చేసిన అంశాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం బాధితుడు ప్రాణాపాయస్థితిలో చికిత్స పొందుతున్నారని ఎఎస్‌పికి వివరించారు . శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ శిల్పచక్రపాణిరెడ్డి బాధితుడిని పరామర్శించినట్లు తెలియజేశారు.
అనంతరం శిల్పచక్రపాణిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ టిడిపి వారు వైకాపా నాయకులు, కార్యకర్తల ఇళ్లపైకి వెళ్లి దాడులుచేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఈ ఘటనలో బాధితులపై కేసులు నమోదు చేయడం అన్యాయమన్నారు. ఈ అంశంపై ఎఎస్‌పి మందజావలిని విచారణ చేయాలని కోరామన్నారు. టిడిపి పాలనలో దుర్మార్గాలు దౌర్జన్యాలు అధికమయ్యాయని ఆరోపించారు. పోలీసులు న్యాయం పక్షాన నిలబడకపోతే నిరసన గళాన్ని విప్పుతామన్నారు. కొన్ని మండలలాల్లో పోలీస్‌స్టేషన్లో ఎస్ఐలు టిడిపి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారిపై పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని న్యాయం వైపు నిలవాలని చక్రపాణిరెడ్డి విజ్ఞప్తి చేశారు.
శిల్పరవిచంద్రకిషోర్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలోని సమస్యలను ఎఎస్‌పి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఒక ఐపిఎస్ అధికారి నంద్యాలకు నియమింపబడటం శుభపరిణామంగా భావిస్తున్నామన్నారు. నంద్యాల మండలం రాయమాల్పురం గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనను ఎఎస్‌పికి వివరించామన్నారు. చట్టం ఎవరికి చుట్టం కాదని, చట్టాలన్ని అలసత్వంలేకుండ అధికారులు అమలు చేయాలన్నారు. తప్పు ఎవరిదైనా చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగుదేశం అధికారంలోనికి వచ్చిన తర్వాత వైకాపా కార్యకర్తలకు అనుబంధంగా ఉన్న నాయకులను వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో వైకాపా నాయకులపై కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయ న్నారు. అన్యాయాన్ని అణచివేసేందుకు పోలీసులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసు అధికారులు న్యాయం వైపు నిలబడకపోతే నిరసన గళాన్ని వినిపిస్తామని శిల్పారవి చంద్రకిషోర్‌రెడ్డి హెచ్చరించారు. వైకాపా నాయకలు దేశంసుధాకరరెడ్డి, అడ్వకేట్ కృష్ణారెడ్డి, గనికరీం, సోమశేఖరరెడ్డి, పార్థుడు,జక్రియా, రాయమాల్పురం బాష, మహబుబ్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై తిరగబడిన ఇద్దరు టీడీపీ నాయకులు అరెస్ట్-రిమాండ్

**- ప్రయివేట్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకంలో అక్రమాలు జరిగాయని బ్లాక్‌మెయిల్ చేసిన నిందితులు**
**- నిందితులను అదుపులోకి తీసుకున్న ఆదోని వన్‌టౌన్ సీఐ శ్రీరామ్, పోలీస్ సిబ్బంది**



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త;**
పట్టణంలోని ఎస్‌కేడీ కాలనీలో ఉన్న మధు ప్రయివేట్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకంలో అవకతవకలు, అవినీతి జరిగిందని ఆసుపత్రి యజమాని గుర్రెడ్డిని బసాపురం గ్రామానికి చెందిన ఇద్దరు టీడీపీ నాయకులైన కమ్మిఏనుగుల రఘునాథ్, కమ్మిఏనుగుల అడివేష్‌లు రూ.50 లక్షలు ఇవ్వాలని బ్లాక్ మెయిల్ చేశారు. ఈ విషయంపై ఆసుపత్రి యజమాని గుర్రెడ్డి ఈనెల 11వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు టీడీపీ నాయకులపై వన్ టౌన్ సీఐ శ్రీరామ్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇద్దరు పోలీసులు బాలభాస్కర్, మునిచంద్ర బ్లాక్ మెయిలర్లకు నోటీసులు ఇవ్వడానికి వెళ్లగా, వారిపై తిరగబడి దాడికి పాల్పడి గాయపరిచి పారిపోయారు. ఇద్దరు పోలీసులు ఈనెల 12వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశరు. ఈ మేరకు ఆ ఇద్దరు టీడీపీ మేకలను శనిఆవరం కొత్త ఓవర్‌బ్రిడ్జి వద్ద తిరుగుతుండగా వారిపై దాడి చేసి అరెస్టు చేశరు. శనివారం స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరు ముద్దాయిలను మీడియాకు చూపుతూ వన్‌టౌన్ సీఐ శ్రీరామ్ వివరాలను వెల్లడించారు. బసాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కమ్మిఏనుగుల రఘునాథ్, కమ్మిఏనుగుల అడివేష్‌లు మధు ఆసుపత్రి యజమాని గుర్రెడ్డిని ఆరోగ్యశ్రీ పథకంలో అవినీతి, అవకతవకలు జరిగాయని, దీనిపై జిల్లా కలెక్టర్, ఆదోని సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు లెటర్‌ను చూపించి ఫిర్యాదును వెనక్కు తీసుకోవడానికి ఆసుపత్రి యజమానిని రూ.50 లక్షలు డిమాండ్ చేశారని తెలిపారు. దీంతో రూ.39 లక్షలకు ఒప్పుకుని, రూ.5 లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చేవిధంగా డీల్ కుదుర్చుకున్నారు. అంతేగాకుండా బలవంతంగా రూ.10 వేలను ఫోన్‌పే చేయించుకున్నారన్నారు. ఈ కేసులో ముద్దాయిలకు నోటీసులు ఇవ్వడానికి ఈనెల 12వ తేదీన సాయంత్రం కానిస్టేబుళ్లు బాలభాస్కర్, మనిచంద్ర వెళ్లగా వారిపై తిరగబడి దాడికి పాల్పడి గాయపరిచి పారిపోయారని తెలిపారు. కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. అయితే శనివారం రాబడిన సమాచారం మేరకు డీయస్పీ హేమలత ఆదేశాల మేరకు తాను, ఎస్ఐ రామస్వామితో పాటు సిబ్బంది కొత్త ఓవర్ బ్రిడ్జి వద్ద ముద్దాయిలు తిరుగుతుండగా పట్టుకుని, రిమాండ్‌కు తరలించామన్నారు. గతంలో కూడా ఎంతోమంది పై ముద్దాయిలు బ్లాక్ మెయిల్ చేసి డబ్బుల వసూళ్లకు పాల్పడిట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఇలా చేస్తే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని సీఐ హెచ్చరించారు.

# కానాల గ్రామస్తుల పక్షాన నిలబడతాం

**- న్యాయం కోసం పోరాడుతాం**
**- మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్ర కిషోర్‌రెడ్డి**



**నంద్యాల, ఫిబ్రవరి 15. ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల మండలం కానాల గ్రామంలో వైకాపా ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలకు సంబంధించి టిడిపి నాయకులు స్థలాలను, పట్టాలను లాక్కొనేందుకు ప్రయత్నం చేస్తున్నారని మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి ఆరోపించారు. పట్టాలను లాక్కోవడం దుర్మార్గమైన చర్య అంటూ పేదలకు న్యాయం చేయాలని కోరుతూ శనివారం నంద్యాల ఎస్‌డిపిఓ, ఎఎస్‌పి మందజావలిని మర్యాద పూర్వకంగా కలిసి కానాల గ్రామస్తులకు జరిగిన అన్యాయాన్ని తెలియజేశారు. అనంతరం శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అర్హులకు ఇళ్లపట్టాలు ఇవ్వడాన్ని స్వాగతిస్తామన్నారు. నంద్యాల పట్టణం ఎస్‌ఆర్‌బిసి కాలనీ సమీపంలోని కుందూనది ప్రాంతంలో పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాల్లో టిడిపి నాయకులు మట్టిని అక్రమంగా తవ్వుకుంటూ నివాసయోగ్యం లేని విధంగా ఆ ప్రాంతాన్ని చేస్తున్నారన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో సంబంధిత ఉన్నతాధికారులు, జిల్లాకలెక్టరు ఉన్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. కానాల గ్రామంలో జగనన్న కాలనీలో పేదలకు ఇచ్చిన పట్టాలను లాక్కోవడం, తిరిగి కొత్త పట్టాలను ఇస్తామని చెబుతూ కొత్తపట్టాలను ఇవ్వడానికి ఇళ్లస్థలానికి రూ.లక్ష డిమాండు చేస్తున్నారని ఆరోపించారు. ఇది అభ్యంతరకర విషయమన్నారు. వైకాపా ప్రభుత్వం ఇలాంటి చర్యలు ఎప్పుడు పాల్పడదని స్పష్టం చేశారు. కానాల గ్రామస్తుల తరపున నిలబడతామని, న్యాయం వైపు పోరాడతామని అన్నారు. పోలీసు అధికారులు పేదల పక్షాన నిలిచి న్యాయం వైపు ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకం

**- రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ లేకనే ప్రాణాలు కోల్పోతున్న ద్విచక్ర వాహనదారులు**
**- ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : డీయస్పీ ఎం.హేమలత**



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త;** హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకమని, ద్విచక్రవాహనదారులు నిర్లక్ష్యం వీడి తప్పనిసరిగా హెల్మెట్ వాడి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆదోని డీయస్పీ మర్రిపాటి హేమలత, ఎంవీఐ సిసిరాదీప్తి సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ముగింపు సందర్భంగా శనివారం పట్టణ ప్రధాన రహదారుల్లో డీయస్పీ, ఎంవీఐ, సీఐలు గంటా సుబ్బారావు, శ్రీరామ్, నల్లప్పతో పాటు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది హెల్మెట్ పెట్టుకుని ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. డీయస్పీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, కోట్ల కూడలి, ఎమ్మిగనూరు సర్కిల్ వరకు, తిరిగి టూటౌన్ పోలీస్ స్టేషన్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీయస్పీ మాట్లాడారు. గత నెల జనవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో ప్రజలకు, విద్యార్థినీ, విద్యార్థులకు, వాహనదారులకు భద్రతా నియమ, నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. హెల్మెట్ లేని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి దానిపై అవగాహన కల్పించామన్నారు. వాహనాలపై దూర ప్రాంతాలకు వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేకపోవడంతో తలకు, మెదడుకు బలమైన గాయాలై ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు చాలావరకు చూస్తున్నామన్నారు. దీంతో మృతుల కుటుంబ సభ్యులు తీరనిశోకం అనుభవించాల్సి ఉంటుందన్నారు. వేగంగా వెళ్లకుండా సెల్‌ఫోన్‌లో మాట్లాడకుండా వాహనాలను నడపాలన్నారు. కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రామ్‌నాథ్, తిరుపాల్, నాగేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

# నిధులు లేక పోవడం వల్ల సంక్షేమ పథకాల అమలులో ఆలస్యం



**ప్యాపిలి,ఫి బ్రవరి 15, ప్రభాతవార్త:**
నిధులు లేక పోవడం వల్ల సంక్షేమ పథకాల అమలులో ఆలస్యం అవుతున్నదని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను ప్యాపిలి పట్టణంలోని ఆర్‌అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడానికి కూటమి ప్రభుత్వం అన్ని వేళలా ముందుంటుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం ఎమ్మెల్యే నా బాధ్యత అని ప్రకటించారు. సూపర్ సిక్స్ పథకాలను హామీలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేరుస్తారని పేర్కొన్నారు. ప్రజలు విన్నవించిన సమస్యలను నిర్లక్ష్యం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోరుకల్లు రిజర్వాయర్ నుండి నియోజకవర్గంలోని గ్రామాలకు తాగునీటిని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రోడ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేస్తామన్నారు. బిసిలకు సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తాహసిల్దార్ భారతి, ఈఓఆర్డీ బాలకృష్ణుడు, టిడిపి నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకరరెడ్డి, టి.శ్రీనివాసులు, ఖాజా పీర్, ప్రతాపరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీశ్రీ దస్తగిరి స్వామి 269వ ఉరుసు ఉత్సవాలు

**ఆస్పరి,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో వెలుగొందుతున్న శ్రీశ్రీ దస్తగిరి స్వామి 269వ ఉరుసు ఉత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా కమిటీ నిర్వాహకులు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామివారి వంశీకులు మున్‌తాన్‌పీరా సాహెబ్, షంషాదీందన్‌సాహెబ్, అ్మద్ హుస్సేన్ సాహెబ్, దాదాపీర్‌సాహెబ్, అహజ్‌రహాంతుల్లా సాహెబ్ దర్గాలోని సమాధికి పుష్పాలంకరణ చేసి స్వామివారి అశ్వాన్ని ఊరేగింపుగా చేశారు. రాత్రి గ్రామ పెద్దల



సమక్షంలో భక్తి రసములతో కూడిన పూజలు ఘనంగా చేశారు. ఉత్సవాలను తిలకించేందుకు ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో గ్రామం కిక్కిరిసి పోయింది. రాత్రి పలకలకోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. భక్తులకు భోజన సధుపాయాలు కల్పించారు. ఉరుసు సంధర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిఐ మస్తాన్ వలి పర్యవేక్షణలో గట్టి భంధోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్యామలమ్మ, ఎంపిటిసి లక్ష్మిదేవి,వీణారెడ్డి,మల్లికార్జునరెడ్డి, మనోహర్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, తిక్కయ్య, డిష్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలు అరికట్టడం కోసం 80 సీసీ కెమెరాలు



**ఆత్మకూరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:**
దొంగతనాలు అరికట్టడం కోసం అర్బన్ పరిధిలో 80 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆత్మకూరు అర్బన్ సిఐ రాము అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, ఆత్మకూరు డిఎస్పీ ఆదేశాల మేరకు ప్రమాదాలు చేసి పారిపోతున్న వాహనాలు ట్రేస్ చేయడం, ఎప్పుడైన చిన్ని చిన్న గొడవలు జరిగినప్పుడు ముద్దాయిలను గుర్తించడం, కాలేజిల వద్ద ఈవ్‌టీజింగ్ చేస్తుంటే గుర్తించడం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని గౌడ్‌సెంటర్, ఆర్‌టిసి బస్టాండ్, నంద్యాల టర్నింగ్ పాయింట్, పెద్ద మసీదు, అంబేద్కర విగ్రహం, సంగమేశ్వర సర్కిల్, పాత బస్టాండ్, కిషన్‌సింగ్ వీది, చరకకాలనీ, అమ్మవారి శాల, సాయిబాబ గుడిరోడ్, వెంగళరెడ్డి నగర్, బాలికల ఉన్నత పాఠశాల, కస్తూర్బాపాఠశాల, జగనన్నకా లనీ, ఫారెస్టు చెక్‌పోస్టు, కరివేన, నల్లకాల్వ, స్మృతి వనం పలు ప్రదేశాలలో 80 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.

# విద్యార్థినీపై నీచ ప్రధానోపాద్యాయుడి లైగింక వేదింపులు

**: కామాంధుడైన ప్రదానోపాధ్యాయునికి దేహశుద్ధి**



**నంద్యాల, పిబ్రవరి 15,ప్రభాతవార్తప్రతినిధి**
తల్లిదండ్రి గురువు దేవం అనే నానుడి ప్రకారము తల్లిదండ్రుల తర్వాత రెండవ స్థానయు గురువుది. గురువుని నేటి సమాజములో దైవముగా పూజిస్తారు. అలాంటి దేవము లాంటి గురువే కామముతో కళ్లు మూసికుని పోయి కన్న కూతురులాంటి విద్యార్థినీని లైంగికముగా వేదిస్తుండముతో గ్రామస్తులంతా కలిసి అ నీచ కామాందుడైన ప్రదానోపాద్యాయుడికి దేహశుద్ధి చేసిన ఘటన అలమూరు గ్రామంలోని యుపి స్కూల్లో శనివారమే చోటు చేసుకుంది.వివరాలోకివెల్లితే పాణ్యం మండలలోని అలమూరు యుపి స్కూల్లో ప్రదానోపాద్యాయుడుగా పని చేస్తున్న మల్లెశ్వర్ అక్కడ ఉన్న విద్యార్థినీలను నిత్యంలైంగికముగా వేదిస్తుండము జరిదేది అయితే ఓపిక నసించిన విద్యార్థినీలు విషయాన్ని తల్లి దండ్రులకు చెప్పడముతో వారు శనివారము మద్యహ్నాము పాఠశాలకు చేరుకుని నీచ కామాందుడైన ప్రదానోపాద్యాయునికి దేహశుద్ధి చేశారు.అనంతరము ప్రజా సంఘాలు అక్కడికి చేరుకోగా మల్లెశ్వర పరారం అయినట్టు తెలుస్తోంది.

# నేడు శ్రీవెంకటసాయి శివాశ్రమ పూజ మహోత్సవం..!



**ఎమ్మిగనూరు క్రైం ,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు పట్టణంలోని తిరుమల నగర్ కాలనీ యందు వెలసిన శ్రీవెంకటసాయి దేవాలయం నందు శివాశ్రమం నందు నేడు ఆశ్రమ పూజ పర్వదిన సంధర్భంగా శ్రీలలితీదేవి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారికి ఉదయం 10 గంటల నుండి భక్తాదుల స్వహస్తాలతో పంచామృతాభిషేకం, శివార్చన, శివ అష్టోత్తర, బిల్వాష్టకమ్, లింగాష్టకమ్, శివాష్టకమ్, తీర్థప్రసాద వినియోగం జరుగనుంది. మధ్యాహ్నం 1గంటకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కావున భక్తులు కార్యక్రమాల్లో పాల్గోని, స్వామి అమ్మవారుల కృపకు పాత్రులగుదురని గురుస్వామి భవాని శంకర్ తెలిపారు. పూజకు వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి రావాలని కోరారు.

# తహశీల్దార్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్రా, స్వర్ణ ఆంధ్రా



**ఆత్మకూరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశ్రుభంగా ఉంచుకోవాలని తహశీల్దార్ రత్నరాధిక పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్రా, స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో బాగంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్, మండల సర్వేయర్, విఆర్ఏలు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

# గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వం ధ్యేయం

**- ఎం.పి. బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే కేఈ**



**పత్తికొండ,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:**
గ్రామాలో మౌళిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం పని చేస్తోందని కర్నూలు ఎం.పి.బస్తిపాటి నాగరాజు,పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. శనివారం పత్తికొండ మండలం నలకదొడ్డి గ్రామంలో ఎంఎన్‌ఆర్జీఎస్ రూ.55 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతు గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగలో సిమెంట్ రోడ్ల పనులు ప్రారంభించి వాటిని పూర్తి చేశామన్నారు. నలకదొడ్డి గ్రామానికి తాగునీటి ఇబ్బంది లేకుండా హంద్రీనీవా ద్వారా త్రాగునీటి పైప్‌లైన్ చేశామని, ఇంటింటికి తాగునీటి కొళాయిలుఏర్పాటు చేస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోకపోవడంతో గ్రామాలు అభివద్ధిలో వెనుకబడ్డాయని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిధులను కేటాయించారని వారు తెలిపారు.అనంతరం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోక్‌నాథ్ ఆధ్వర్యంలో మస్తానయ్య స్వామి దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక పార్టీనేతలు తదితరులు పాల్గొన్నారు.

# నియమ నిబంధనల ప్రకారం రీ సర్వేను నిర్వహించాలి-కలెక్టర్

**- రీ సర్వేకు ముందుగా రైతులకు తప్పనిసరిగా నోటీసులు ఇవ్వాలి**
**- గోనెగండ్లలో రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన - కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**గోనెగండ్ల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**
పొరపాట్లకు తావు లేకుండా నియమ నిబంధనల ప్రకారం రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సర్వే అధికారులను ఆదేశించారు. మండల కేంద్రమైన గోనెగండ్లలోని శనివారం రీ సర్వే పైలట్ ప్రాజెక్టుగా ఎంపికయి, రీ సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ రీ సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రీ సర్వే నిర్వహించేటప్పుడు ముందుగా రైతులకు నోటీసులు ఇచ్చి, తగిన సమయం ఇవ్వాలని తదుపరి వారి సమక్షంలోనే భూములను సర్వే చేయాలని కలెక్టర్ సర్వే అధికారులను ఆదేశించారు. సర్వే ప్రారంభంలోను, సర్వే చేసినపుడు ఎండింగ్ లో ఫోటోలు తీయాలని కలెక్టర్ తెలిపారు.సర్వే సమయంలో వీఆర్వో కూడా ఉండాలని,గ్రామ లెక్కల్లో ఏమైనా పొరపాట్లు అక్కడికక్కడే సరి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అక్కడే ఉన్న రైతులు మునిస్వామి,పొట్ల రవి తో కలెక్టర్ మాట్లాడారు.రైతులతో మాట్లాడుతూ సర్వే చేయడానికి ముందే మాకు నోటీసులిచ్చారా? మీకు పాస్ పుస్తకాలు ఉన్నాయా? రీ సర్వేలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని కలెక్టర్ ఆరా తీశారు.నోటీసులు ఇచ్చారని,మా సమక్షంలోనే సర్వే చేస్తున్నారని రైతులు సమాధానం ఇచ్చారు.రీ సర్వేకు సంబంధించిన రికార్డ్స్, సర్వే మ్యాప్‌లను,సర్వే నిర్వహిస్తున్న భూములను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి,సర్వే ఏడి ముని కన్నన్,తహశీల్దార్ కుమార స్వామి, సర్వే డీటీ శిరిష,వీఆర్వోలు మల్లికార్జు, రంగస్వామి,సర్వేలు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త నుండి సంపద సృష్టించడం సాధ్యమే

**కర్నూలు విద్య, ఫి బ్రవరి 15, ప్రభాతవార్తః**
చెత్త నుండి సంపద సృష్టించడం సాధ్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో ఏజీఎం అన్వర్ బాష అధ్యక్షతన తడి చెత్త పొడి చెత్త ప్రమాదకరమైన చెత్త అంశంపై మున్సిపల్ అధికారులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి మాట్లాడుతూ చెత్త నుండి సంపద సృష్టించడం సాధ్యమని పేర్కొన్నారు. అరుబయట పడేసిన రసాయనిక క్యారీ బాగులను తిని గోవులు, ఇతర జంతువులు మరణిస్తున్నాయని వీటిని నివారించడానికి మున్సిపల్ అధికారులు నిర్ధేశించిన ప్రదేశంలోని చెత్తలను పడేసే విధంగా ప్రజలు బాధ్యత తీసుకోవాలన్నారు. స్కూల్ ఏజీఎం అన్వర్ బాష మాట్లాడుతూ మనం నివసిస్తున్న ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా ఇతరులు పాటించేవిధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ పెరుగుపురుశోత్తమ్‌రెడ్డి, ఆరోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, వుశేన్, వార్డు ఇంచార్జి పల్లె రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

